ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com
RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
SUPHALA AKSHARAM

SATURDAY 28TH FEBUARY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 327 COST : 3\- KHAMMAM, TELANGAN

శనివారం 28 ఫిబ్రవరి 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 327 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## సౌందర్ రాజన్ మృతికి సిఎం రేవంత్ సంతాపం

**సంతాపం ప్రకటించిన మాజీ సిఎం జగన్**

హైదారాబాద్,ఫిబ్రవరి27 ప్రముఖ పుణ్యక్షేత్రం చిలుకూరు శ్రీ బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు సౌందర రాజన్ మరణించారన్న వార్త తెలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం అధ్యాపకుడిగా, రిజిస్ట్రార్‌గా ఎంతో మంచి పేరు గడించిన సౌందర రాజన్ ఆధ్యాత్మిక చైతన్యం

2వ పేజిలో..

# బిఆర్ఎస్ నేతలపై తప్పుడు కేసులు అబద్ధం

- జీఐ ఆన్ వీల్స్.. టీజీఎస్ఆర్టీసీ శ్రీకారం
- బస్సులపై జీఐ వారసత్వ ప్రదర్శన
- జీఐ హస్తకళలతో అలంకరించిన ప్రత్యేక బస్సులు
- జెండా ఊపి ప్రారంభించిన గవర్నర్ , మంత్రి పొన్నం



హైదరాబాద్,ఫిబ్రవరి27 (అక్షరం న్యూస్)

దేశంలోనే తొలిసారిగా 'జీఐ ఆన్ వీల్స్' కార్యక్రమాన్ని శుక్రవారం హైదరాబాద్‌లోని మహాత్మా గాంధీ బస్ స్టేషన్ వద్ద తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభించారు. కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , టీజీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ / మేనేజింగ్ డైరెక్టర్ నాగిరెడ్డి , హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి పాల్గొన్నారు.సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, జీఐ గుర్తింపు పొందిన కళారూపాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, వాటిని ప్రాచుర్యంలోకి తీసుకురావడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు. తెలంగాణ యువ రాష్ట్రంగా సాంస్కృతిక గుర్తింపును బలోపేతం చేసుకోవడం అవసరమని తెలిపారు. సంస్కృతి సమాజానికి ఆత్మస్వరూపమని, సాంస్కృతిక అవగాహన లేకుండా సమాజం అభివృద్ధి సాధ్యం

కాదని అన్నారు. ఈ తరహా కార్యక్రమాలు యువతలో సంప్రదాయ కళలపై ఆసక్తిని పెంచుతాయని, కళాకారులకు గౌరవాన్ని కల్పిస్తాయని పేర్కొన్నారు. రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమం గవర్నర్ గారి దూరదృష్టి ఫలితమని తెలిపారు. జీఐ ఉత్పత్తుల ప్రాచుర్యం, మార్కెటింగ్ మరియు విస్తరణకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ చర్యల ద్వారా గ్రామీణ కళాకారులకు ఉపాధి అవకాశాలు పెరిగి, ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని చెప్పారు. టీజీఎస్ఆర్టీసీ ద్వారా ఈ కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో అమలు చేయడానికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా పోచంపల్లి ఇక్కత్ వరంగల్ , వరంగల్ తివాచీలు (కార్పెట్లు), కరీంనగర్ సిల్వర్ ఫిలిగ్రీ, నారాయణపేట్ చీరలు, చెరియల్ స్క్రోల్ పెయింటింగ్స్, నిర్మల్ పెయింటింగ్స్ వంటి తెలంగాణకు చెందిన ఆరు ప్రముఖ జీఐ హస్తకళలను బస్సులపై ప్రత్యేకంగా ప్రతిష్టించారు. ఈ కళారూపాలు తెలంగాణ కళాకారుల నైపుణ్యానికి ప్రతీకలుగా నిలుస్తూ, ప్రజా రవాణా ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత ప్రచారం పొందనున్నాయి. ప్రజా రవాణా వ్యవస్థను సృజనాత్మక వేదికగా మలచి, తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని

మిగతా 2వ పేజిలో..



## దోమల నివారణ, శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి

- కేటాయించిన స్థలంలోనే చెత్త వేసేలా అవగాహన
- హోటల్స్‌లో ఫుడ్ సేఫ్టీకి ప్రత్యేక చర్యలు
- అవసరమైతే కిచన్‌లలో సిసి కెమెరాల ఏర్పాటుతో పరిశీలన
- మున్సిపల్ శాఖపై సమీక్షలో సిఎం రేవంత్ సూచనలు

హైదారాబాద్,ఫిబ్రవరి27 ( (అక్షరం న్యూస్)

శానిటేషన్, దోమల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు దిశానిర్దేశంచేశారు. మున్సిపల్ అధికారులు మార్క్ చేసిన చోటనే చెత్త వేసేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతో సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశానికి సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

మిగతా 2వ పేజిలో..

## రాష్ట్రంలో కాంగ్రెస్ ఉన్నా..నడిగడ్డ బిఆర్ఎస్ వెనకే

- పాలమూరులో గెలిచిన కౌన్సిలర్లకు సన్మానం
- రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందనన కెటిఆర్




హైదరాబాద్,ఫిబ్రవరి27

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ నడిగడ్డలో మాత్రం ప్రజల విశ్వాసం ఇప్పటికీ బీఆర్ఎస్ పైనే ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నడిగడ్డ స్ఫూర్తి రాష్ట్రం మొత్తం

మిగతా 2వ పేజిలో..

## తమిళనాట ఒకే విడతలో ఎన్నికలు

**పరిశీలనలో ఉందన్న ఎన్నికల సంఘం ఛైర్మన్**




చెన్నై,ఫిబ్రవరి2 : తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ఒకే విడతలో నిర్వహించాలని పలు పార్టీలు సూచించినట్లు సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. వారి విజ్ఞప్తులను వివిధ కోణాల నుంచి పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పుడే

మిగతా 2వ పేజిలో..

## రచ్చకెక్కిన విజయ్ వ్యక్తిగత జీవితం

- భర్తతో మానసికంగా ఐదేళ్లుగా దూరంగా ఉన్నట్లు సంగీత వెల్లడి
- ఇక వేగలేనంటూ చెంగల్పట్టు ఫ్యామిలీ కోర్టులో విడాకులకు దరఖాస్తు
- రాజకీయంగా దెబ్బేనంటున్న పరిశీలకులు

చెన్న,ఫిబ్రవరి27అక్షరం న్యూస్)) తమిళ సినీ నటుడు, తమిళగ వెట్రి కళగం పార్టీ అధినేత విజయ్‌వ్యక్తిగత జీవితం చర్చనీయాంశంగా మారింది. ఆయన భార్య సంగీత సంచలన ఆరోపణలు చేశారు. ఐదేళ్ల కిందటే తాము మానసికంగా విడిపోయామని విజయ్ భార్య సంగీత

మిగతా 2వ పేజిలో..

# న్యాయవ్యవస్థపై పెట్టుకున్న నమ్మకం నిలబడింది

- కడిగిన ముత్యంలా బయటకు వస్తానని ఆనాడే చెప్పా
- కష్టకాలంలో అండగా నిలిచి వారిందరికీ కృతజ్ఞతలు
- ఢిల్లీ కోర్టు తీర్పుపై కవిత హర్షం



హైదారాబాద్,ఫిబ్రవరి27 న్యాయవ్యవస్థపై తాను పెట్టుకున్న నమ్మకం నిలబడిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కవిత అన్నారు. తను నిందితురాలిగా ఉన్న దిల్లీ మద్యం కేసును కోర్టు కొట్టివేసిన నేపథ్యంలో హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. నేను కడిగిన ముత్యంలా బయటికి వస్తానని తెలంగాణ ప్రజలకు మొదట్నుంచి చెబుతున్నాను. అలాగే వచ్చాను. ఇది కేవలం రాజకీయ కక్షతో పెట్టిన కేసు అని ఎన్నోసార్లు చెప్పాను. అదే నిజమైంది. దీంతో నేను, నా కుటుంబం కొన్ని నెలలపాటు క్షోభ అనుభవించాం. విపక్షాలను వేధించేందుకు దర్యాప్తు సంస్థలను వాడుకుంటున్నారు. కోర్టు తీర్పు రాకుండానే నాపై కొందరు అనుచితంగా మాట్లాడారు. కష్ట సమయంలో అండగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు. మరింత ఉత్సాహంతో ప్రజలకు సేవ చేస్తాను అని కవిత అన్నారు. కోర్టు తీర్పు వెలువడిన అనంతరం 'సత్యమేవ జయతే' అని 'ఎక్స్'లో ఆమె పోస్ట్ చేశారు. ఢిల్లీ లిక్కర్ కేసులో రౌస్ అవెన్యూ కోర్టు కీలక తీర్పు వెల్లడించింది. లిక్కర్ పాలసీ అవినీతి కేసులో సరైన

మిగతా 2వ పేజిలో..

## సౌత్ గ్రూప్ అంటూ పేర్కొనడాన్ని తప్పపట్టిన కోర్టు

**ప్రాంతాల వారీగా నేరాన్ని నిర్ధారించలేమని వ్యాఖ్య**

మిగతా 2వ పేజిలో..

## అఫ్ఘాన్‌పై వైమానిక దాడులు ప్రారంభం

- బహిరంగ యుద్ధం మొదలు పెట్టామన్న ఖవాజా
- మధ్యవర్తిత్వానికి సిద్ధమని ప్రకటించిన ఇరాన్

ఇస్లామాబాద్,ఫిబ్రవరి27 పాకిస్థాన్- అఫ్గానిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. సరిహద్దుల్లో ఇరుదేశాల మధ్య భీకర దాడులు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో పాక్ కీలక ప్రకటన చేసింది. అఫ్గాన్ పై బహిరంగ యుద్ధం ప్రారంభించినట్లు తెలిపింది. ఈ మేరకు పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టారు. 'మా సహనం నశించింది. ఇప్పుడు మాకు.. మీకు మధ్య బహిరంగ యుద్ధమే' అని అఎ÷-గానిస్థాన్‌ను ఉద్దేశించి పేర్కొన్నారు. గురువారం రాత్రి అఫ్గాన్ దాడులకు బదులుగా పాక్ వైమానిక దాడులు ప్రారంభించింది. దీనికి 'ఆపరేషన్ గజబ్ లిల్ హక్'గా పేర్కొంది. కాబుల్‌లో మూడుసార్లు పేలుడు శబ్దాలు వినిపించాయని తాలిబన్ అధికారులు పేర్కొన్నారు. కాబుల్

మిగతా 2వ పేజిలో..

# దోమల నివారణ, శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి

➢ మొదటి పేజి తరువాయి

రామకృష్ణారావు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. ఎప్పటికప్పుడు పనులు పూర్తి చేసేందుకు అవసరమైతే టెక్నాలజీని ఉపయోగించాలని సీఎం రేవంత్‌రెడ్డి మార్గనిర్దేశం చేశారు. కోర్ అర్బన్ రీజియన్‌లో ఉన్న అన్ని స్ట్రీట్‌లైట్స్‌కు ప్రత్యేక నెంబర్ ఇచ్చి డ్యాష్ బోర్డుకు కనెక్ట్ చేయాలని సూచించారు. టెక్నాలజీ ద్వారా సమస్య తలెత్తిన చోట వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నగర పరిధిలో ఫుడ్ సేఫ్టీకి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. హోటల్స్‌లోని కిచెన్‌లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానించాలని దిశానిర్దేశం చేశారు. తరచూ తనిఖీలు నిర్వహించడంతో పాటు ప్రత్యేక మానిటరింగ్ వింగ్ ఎప్పటికప్పుడు పరిశీలించేలా చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్దేశించారు. హోటల్స్‌కి రేటింగ్, సర్టిఫికేట్ ఇచ్చే విధానాన్ని పరిశీలించాలని సూచించారు. ఫైర్ సేఫ్టీ విషయంలో అడ్వాన్స్‌డ్ ఎక్విప్‌మెంట్ వినియోగించాలని మార్గనిర్దేశం చేశారు. నగరంలోని సిగ్నల్ జంక్షన్స్, సర్కిల్స్‌లో వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ఏర్పాటు చేసి వర్షపు నీటిని ఒడిసి పట్టాలని సూచించారు. ఇందుకు ముందుగా కొన్ని ఏరియాలను గుర్తించి పైలట్ ప్రాజెక్టుగా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ఏర్పాటు చేయాలిని సీఎం రేవంత్‌రెడ్డిసూచన చేశారు.టెక్నాలజీ ద్వారా సమస్య తలెత్తిన చోట వెంటనే పరిష్కారం జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. హోటల్స్ లోని కిచెన్ లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానించాలి

తరచూ తనిఖీలు నిర్వహించడంతో పాటు ప్రత్యేక మానిటరింగ్ వింగ్ ఎప్పటికప్పుడు పరిశీలించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు ముందుగా కొన్ని ఏరియాలను గుర్తించి పైలట్ ప్రాజెక్టుగా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ఏర్పాటు చేయాలన్నారు.

## బిఆర్ఎస్ నేతలపై తప్పుడు కేసులు అబద్ధం

➢ మొదటి పేజి తరువాయి

ప్రజలకు చేరవేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా చేపట్టటం జరిగిందని మంత్రి స్పష్టం చేశారు. మేనేజింగ్ డైరెక్టర్ నాగి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రతిబింబించే ఈ కార్యక్రమం గవర్నర్ గారి ఆలోచనల ఫలితమని తెలిపారు. బస్సులపై జీఐ కళారూపాలను ప్రదర్శించడం ద్వారా సంస్కృతిని ప్రజలకు చేరువ చేయడంతో పాటు కళాకారులకు ప్రోత్సాహం అందించడమే లక్ష్యమని చెప్పారు. బస్సులపై ప్రదర్శించిన డిజైన్లను జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ విద్యార్థులు రూపొందించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నగదు బహుమతులు మెమొంటోలు అందజేశారు. జీఐ గుర్తింపుల సాధనలో సేవలందించిన సుభజిత్ సహా ప్రత్యేకంగా సన్మానించారు. ఆరు జీఐ కళారూపాలకు చెందిన కళాకారులను కూడా ఘనంగా సత్కరించారు.తదనంతరం గవర్నర్ , మంత్రి , జిల్లా కలెక్టర్ టీజీఎస్ఆర్టీసీ అధికారులు కలిసి జీఐ హస్తకళలతో అలంకరించిన ప్రత్యేక బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. ÷బిగోళిక సూచిక (జీఐ) అనేది ఒక ప్రాంతానికి ప్రత్యేకమైన ఉత్పత్తి లక్షణాలు, నైపుణ్యం, సంప్రదాయాన్ని ప్రతిబింబించే సమిష్టి మేధో సంపత్తి హక్కు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రానికి 18 జీఐ గుర్తింపు పొందిన ఉత్పత్తులు ఉన్నాయి. జీఐ గుర్తింపు ద్వారా సంప్రదాయ కళలు, వారసత్వాన్ని సంరక్షించడం, నకిలీలను నివారించడం, కళాకారులకు గుర్తింపు కల్పించడం, వారి జీవనోపాధిని స్థిరంగా నిలుపుటకు దోహదపడుతుంది. కార్యక్రమంలో టీజీఎస్ఆర్టీసీ ఉన్నతాధికారులు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు రాజశేఖర్ , శ్రీ ఖుస్రో షా ఖాన్, రీజినల్ మేనేజర్లు శ్రీలత , సుధ పరిమళ , జేఎన్ఏఎఫ్ఏయూ ప్రతినిధులు, కళాకారులు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రచ్చకెక్కిన విజయ్ వ్యక్తిగత జీవితం

➢ మొదటి పేజి తరువాయి

అన్నారు. విజయ్‌కి ఓ నటితో వివాహేతర సంబంధం ఉందని ఆరోపించారు. ఆ నటితో విదేశాలకు, పార్టీలకు విజయ్ వెళ్తారని చెప్పుకొచ్చారు. విజయ్ తనను వేధింపులకు గురి చేస్తున్నారని.. ఇది ఇలాగే కొనసాగితే ఆ నటి పేరు బయటపెడతానంటూ సంగీత హెచ్చరించారు. వివాహేతర సంబంధం ఓ ద్రోహమని సంగీత ఫైర్ అయ్యారు. విజయ్ వివాహేతర సంబంధం గురించి 2021లో తెలిసిందని అన్నారు. ఆ నటితో సంబంధం తెంచుకుంటానని విజయ్ తనతో చెప్పారని ప్రస్తావించారు. మాట తప్పి ఆ సంబంధాన్ని కొనసాగిస్తూనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో పదేపదే తమ మధ్య విభేదాలు వచ్చాయని చెప్పుకొచ్చారు. ఆ నటికి మద్దతుగా విజయ్ మాట్లాడుతూ వచ్చారని.. ఆయన నిర్లక్ష్యం కారణంగా తాను ఒంటరినయ్యానని సంగీత పేర్కొన్నారు. ఈ క్రమంలో ఆయన భార్య సంగీత చెంగల్‌పట్టు కుటుంబ న్యాయస్థానంలో విడాకుల కోసం పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యవహారం తమిళనాడు రాజకీయ, సినీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వివాహ జీవితం సజావుగా కొనసాగడం లేదని, వ్యక్తిగత కారణాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె పిటిషన్‌లో పేర్కొన్నారు. న్యాయస్థానం ఈ పిటిషన్‌ను స్వీకరించగా.. ఏప్రిల్ 20వ తేదీన కోర్టుకు హాజరుకావాలని విజయ్‌కు నోటీసులు జారీ చేసింది.

విజయ్, సంగీత వివాహం 1999లో జరిగింది. సంగీత లండన్‌కు చెందిన తమిళ కుటుంబానికి చెందినవారు. విజయ్ నటుడిగా ఎదుగుతున్న సమయంలో ఆయన అభిమానిగా సంగీత పరిచయం అయ్యారు. ఆ పరిచయం ప్రేమగా మారింది. కుటుంబ సభ్యుల సమ్మతితో వీరిద్దరూ పెళ్లి చేసుకున్నారు. ఈ దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే, వివాహమైన కొంతకాలం తర్వాతే ఇద్దరి మధ్య అభిప్రాయ భేదాలు ప్రారంభమైనట్లు సమాచారం. గత కొన్నేళ్లుగా వీరిద్దరూ వేర్వేరుగా జీవిస్తున్నారని సినీవర్గాల్లో ప్రచారం ఉంది. ప్రత్యేకంగా విజయ్ రాజకీయాల్లోకి ప్రవేశించిన తర్వాత వ్యక్తిగత జీవితంలో మార్పులు వచ్చాయని కొందరు విశ్లేషిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇద్దరి మధ్య విభేదాలు మరింత పెరిగినట్లు తెలుస్తోంది. ఇప్పుడు సంగీత విడాకులు కోరుతూ పిటిషన్ వేయడంతో ఈ వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. విజయ్, త్రిషకు మధ్య సంబంధం ఉందంటూ గత కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. ఇటీవల తమిళనాడుకు చెందిన కొందరు రాజకీయ నేతలు సైతం ఇవే కామెంట్స్ చేశారు. విజయ్ త్రిష ఇంటిని విడిచి ప్రజల్లోకి రావాలంటూ బీజేపీ నాయకుడు నయినర్ నాగేంద్రన్ కామెంట్ చేశారు. ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు తమిళనాట పెద్ద వివాదానికి దారి తీశాయి. ఈ వ్యాఖ్యలపై త్రిష తీవ్రంగా స్పందించడం.. ఆ తర్వాత నాగేంద్రన్ క్షమాపణలు చెప్పడంతో వివాదం కాస్త సద్దుమణిగింది. ఇంతలో సంగీత విడాకులు కోరుతూ కోర్టును ఆశ్రయించడంతో.. విజయ్ – త్రిష రిలేషన్ ఆరోపణలకు మరింత బలం చేకూరినట్లయ్యింది. విజయ్ ఇటీవలే రాజకీయాల్లోకి ప్రవేశించి తమిళగ వెట్రి కళగం పార్టీని స్థాపించారు. 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలను లక్ష్యంగా పెట్టుకుని ఆయన రాజకీయ కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నారు. ఈ సమయంలో వ్యక్తిగత జీవితంలో ఇలాంటి పరిణామం చోటుచేసుకోవడం ఆయన రాజకీయ భవిష్యత్తుపై ప్రభావం చూపుతుందా అనే చర్చ జరుగుతోంది. అయితే, విజయ్ అభిమానులు మాత్రం ఆయనకు మద్దతుగా నిలుస్తున్నారు. విజయ్ తమిళ సినీ పరిశ్రమలో అత్యంత ప్రజాదరణ పొందిన నటుల్లో ఒకరు. ఆయన వ్యక్తిగత జీవితంపై వచ్చిన ఈ వార్త అభిమానులను కలవరపరిచింది. సోషల్ మీడియాలో అభిమానులు తమ స్పందనలు తెలియజేస్తున్నారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ ఉన్నా..నడిగడ్డ బిఆర్ఎస్ వెనకే

➢ మొదటి పేజి తరువాయి

వ్యాపించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన కౌన్సిలర్లకు తెలంగాణ భవన్‌లో సన్మానించారు. సర్పంచ్ ఎన్నికల నుంచి మున్సిపల్ ఎన్నికల వరకు మెజారిటీ స్థానాలు గెలుచుకోవడం పార్టీ బలాన్ని నిరూపిస్తోందన్నారు. ఆలంపూర్, ఐజ, గద్వాల, వడ్డేపల్లి ప్రాంతాల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు అందించిన మద్దతు విశేషమని తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం అరాచక పాలన నడుస్తోందని కేటీఆర్ విమర్శించారు. నాగర్‌కర్నూల్‌లో రెండు నెలల పాప మరణ ఘటన, కోదాడలో దళిత యువకుడు కర్ల రాజేష్ లాకప్ డెత్ వంటి ఘటనలు ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ఖమ్మం వెలుగుమట్లలో ఇళ్ల కూల్చివేతలు ప్రజలను రోడ్డున పడేసిన దారుణ చర్యలని ఆక్షేపించారు. కేసీఆర్ నాయకత్వంలో గతంలో అభివృద్ధి, సంక్షేమం రెండు జోడెడ్లలా ముందుకు సాగాయని, కానీ ప్రస్తుతం రాష్ట్రంలో అవినీతి, అరాచకం జోడెడ్లుగా మారాయని విమర్శించారు. చెక్ డ్యామ్‌లు పేల్చడం, ఫ్లలె ప్రకృతి వనాల్లో చెట్ల నరుకులు వంటి చర్యలు రాష్ట్రాన్ని వెనక్కి నెడుతున్నాయని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని, రైతు బంధు, ఎరువుల సరఫరా వంటి అంశాల్లో రైతులను తీవ్రంగా నిరాశపరిచిందని పేర్కొన్నారు. ప్రజలకు ఇప్పుడు కాంగ్రెస్ నిజ స్వరూపం అర్థమైందన్నారు.ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామి రెడ్డి ప్రజల సమస్యలపై అంకితభావంతో పనిచేసే నాయకుడని, ఎమ్మెల్యే విజయుడు కూడా అదే తత్వాన్ని కొనసాగిస్తున్నారని ప్రశంసించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను ప్రలోభాలకు గురిచేసే ప్రయత్నాలు చేస్తుందని ముందుగానే హెచ్చరించిన కేటీఆర్, పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరోసారి కేసీఆర్ నాయకత్వంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## తమిళనాట ఒకే విడతలో ఎన్నికలు

➢ మొదటి పేజి తరువాయి

దీనిపై ఒక స్పష్టత ఇస్తామని అన్నారు.తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధతపై జ్ఞానేశ్ కుమార్ శుక్రవారంనాడు సమీక్ష జరిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ఇటీవల రాష్ట్రంలో జరిపిన ఎస్ఐఆర్ పక్రియ దేశానికే ఒక మోడల్‌గా నిలిచిందని, విజయవంతంగా ఈ పక్రియ పూర్తయిందని చెప్పారు. ఎస్ఐఆర్‌తో పెద్ద ఎత్తున ఓటర్లను జాబితా నుంచి తొలగించనున్నట్టు కొన్ని రాజకీయల పార్టీలు విమర్శించినప్పటికీ, ఓటర్ల జాబితా ప్రక్షాళన విషయంలో ఈసీ అధికారులు ఎంతో ప్రొఫెషనలిజం కనబరిచారని ప్రశంసించారు. ఇటీవల కాలంలో ఏమాత్రం పొరపాట్లకు తావీయకుండా బీహార్ ఎన్నికలు జరిగాయని, అంతకు మించి మరింత మెరుగ్గా తమిళనాడులో ఎన్నికలు నిర్వహిస్తామని, సరికొత్త రికార్డు సృష్టిస్తామని తెలిపారు. ఓట్ల లెక్కింపు పక్రియ పూర్తయిన ఏడు రోజుల వరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల్లో నమోదైన ఓట్లతో వీవీపాట్ల స్లిప్పులను వెర్గి÷ చేసుకోవడానికి అభ్యర్థులను అనుమతిస్తామని సీఈసీ తెలిపారు. అయితే ఇందుకు కొంత మొత్తం చెల్లించాలని అన్నారు. ఈవీఎం రౌండ్లకు ముందు పోస్టల్ బ్యాలెట్లను రెండు రౌండ్లు కౌంటింగ్ జరుపుతామని చెప్పారు.

## లొంగిన మావోయిస్టులకు అండ

### రివార్డులు త్వరగా అందచేస్తాం

### లొంగిన నేతలతో సిఎం రేవంత్ భేటీ

హైదారాబాద్,ఫిబ్రవరి27మావోయిస్టుల అగ్రనేతలతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం సచివాలయంలో సమావేశం అయ్యారు. ఈ క్రమంలో మావోయిస్టుల లొంగుబాటు పాలసీపై సీఎం చర్చించారు. ఈ సందర్భంగా ఒక్కొక్కరిని పలకరించారాయన. మావోయిస్టుల పునరావాసంపై హామీ ఇచ్చారు. లొంగిపోయిన మావో నేతలపై ఉన్న రివార్డును వెంటనే అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అనుమతిస్తే జైల్లో ఉన్న మావోయిస్టులను కలుస్తామని మావోయిస్టు నేతలు పేర్కొన్నారు. అలాగే , లొంగిపోయిన మావోయిస్టుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. లొంగిపోవటానికి చొరవ చూపిన ప్రభుత్వానికి, సీఎం రేవంత్‌కి మావోయిస్ట్ నేతలు ధన్యవాదాలు తెలిపారు. చట్టప్రకారం పునరావాసం, రక్షణ పరమైన సహకారం తమ ప్రభుత్వం అందిస్తుందని భరోసా కల్పించారు. మావోయిస్టుల లొంగుబాటుపై తెలంగాణ అసెంబ్లీలో ప్రకటన చేస్తానని తెలిపారు. మావోయిస్టులతో రాష్ట్ర ప్రభుత్వం జరిపిన చర్చలు బాగున్నాయని మావోయిస్టులు అన్నారు. ఈ ప్రభుత్వ లొంగుబాటు పాలసీ బాగుందని సీఎంకు మావోయిస్టు అగ్రనేత దేవ్‌జీ తెలిపారు. తమ భవిష్యత్ ప్రణాళికలపై సీఎం రేవంత్‌రెడ్డికి మావోయిస్టు అగ్రనాయకులు వివరించారు.

## ప్రేమ పెళ్లిపై సోదరుడి కర్కశం

### యువకుడిపై స్నేహితులతో కలసి దాడి

### ప్రాణాపాయ స్థితో గాంధీలో చికిత్స

భువనగిరి,ఫిబ్రవరి27(ప్రేమించి పెళ్లి చేసుకున్న యువకుడిపై హత్యాయత్నం జరిగింది. తన చెల్లిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడని యువకుడిపై ఓ వ్యక్తి చంపేందుకు ప్రయత్నించాడు. ఈ ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారంలో చోటుచేసుకుంది. ప్రస్తుతం బాధితుడు గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. హైదరాబాద్‌లోని నేరెడ్‌మెట్ ప్రాంతానికి చెందిన అజయ్, రామలింగంపల్లికి చెందిన యువతి గత కొంతకాలంగా ప్రేమించుకున్నారు. ఇటీవల మూడు రోజుల క్రితం వీరిద్దరు వివాహం చేసుకున్నారు. ఈ క్రమంలో అజయ్‌పై యువతి సోదరుడు పగ పెంచుకున్నాడు. బుధవారం యువతి మొబైల్ నుంచి రామలింగంపల్లికి రావాలంటూ అజయ్‌కి ఆమె సోదరుడు మెసేజ్ చేశాడు. తనను తన ప్రియురాలే పిలిచిందని భావించిన అజయ్ రామలింగంపల్లికి వెళ్లాడు. ఆ గ్రామ శివార్లలోకి రాగానే యువతి సోదరుడు అజయ్‌పై విచక్షణా రహితంగా దాడి చేశాడు. యువతి సోదరుడు, అతని స్నేహితులు అజయ్ కళ్లలో కారం చల్లి... అనంతరం కత్తులతో దాడి చేశారు. అజయ్‌పై 14 సార్లు కత్తితో దాడికి పాల్పడ్డారు. అపస్మారక స్థితిలో పడిపోవడంతో చనిపోయాడని భావించి అక్కడి నుండి వెళ్ళిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలికి చేరుకున్నారు. తీవ్ర గాయాలతో పడి ఉన్న అజయ్‌ని గాంధీకి తరలించారు. ప్రస్తుతం అతడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# సౌందర్ రాజన్ మృతికి సిఎం రేవంత్ సంతాపం

హైదారాబాద్,ఫిబ్రవరి27 ప్రముఖ పుణ్యక్షేత్రం చిలుకూరు శ్రీ బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు సౌందర రాజన్ మరణించారన్న వార్త తెలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం అధ్యాపకుడిగా, రిజిస్ట్రార్‌గా ఎంతో మంచి పేరు గడించిన సౌందర రాజన్ ఆధ్యాత్మిక చైతన్యంవిస్తరింపజేయడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. చిలుకూరు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారని కొనియాడారు. సౌందర రాజన్ ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ దుఃఖ సమయంలో వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించాలని భగవంతుడిని ప్రార్థించారు. సౌందర రాజన్ మృతిపట్ల ముఖ్యమంత్రి వారి కుటుంబానికి, శ్రేయోభిలాషులకు సంతాపాన్ని, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. చిలుకూరు ఆలయ ప్రధాన అర్చకులు సౌందరరాజన్ మృతిపై మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. దశాబ్దాలపాటు చిలుకూరు బాలాజీ స్వామి సేవలో అంకితభావంతో పనిచేశారని తెలిపారు. గొప్ప అధ్యాత్మికవేత్తగా గుర్తింపు పొందారని వివరించారు. ఆయన మరణం ఆధ్యాత్మిక రంగానికి తీరనిలోటని తెలిపారు.

# న్యాయవ్యవస్థపై పెట్టుకున్న నమ్మకం నిలబడింది

➢ మొదటి పేజి తరువాయి

ఆధారాలు లేవని వ్యాఖ్యలు చేసింది. సీబీఐ సరైన మెటీరియల్ లేకుండా కేసులో ఇరికించిందని కోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. భారీ ఛార్జ్‌షీట్‌లో అనేక లోపాలు ఉన్నాయని, వాటికి సాక్షులు లేదా స్టేట్‌మెంట్ల మద్దతు లేదని స్పష్టం చేసింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు భారీ ఊరట లభించింది. కవితకు క్లీన్ చీట్ ఇచ్చింది రౌస్ అవెన్యూ కోర్టు కవితపై సీబీఐ నమోదు చేసిన అభియోగాలన్నిటిని కొట్టివేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు సీబీఐ ప్రత్యేక కోర్టు జడ్జి జితేందర్ సింగ్. అరవింద్ కేజ్రీవాల్, సిసోడియాతో పాటు కవితకు క్లీన్ చిట్ ఇచ్చింది. లిక్కర్ కేసులో ఐదు నెలల పాటు కవిత జైల్లో ఉన్నారు. లిక్కర్ కేసులో కోర్టు తీర్పుపై కవిత స్పందించారు. కవిత మాట్లాడుతూ.. నిజం గెలిచింది.. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు నుంచి కడిగిన ముత్యంలా బయటకు వచ్చా.. నా తల్లిదండ్రులు, అత్తామామలు మాకు అండగా నిలిచారు.. కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీని టా÷-గ్గ÷ట్ చేయడానికే ఈ కేసు పెట్టారు.. నన్ను మూడేళ్ల పాటు నానా మాటలు అన్నారు.. సోషల్ మీడియాలో ట్రోల్స్ చేశారు.. రాజకీయ కుట్రతోనే ఈ కేసు పెట్టారని నిరూపితమైంది.. నాకు అండగా నిలిచిన వారిని మరిచిపోను అంటూ కవిత భావోద్వేగానికి గురైంది.

## సౌత్ గ్రూప్ అంటూ పేర్కొనడాన్ని తప్పుపట్టిన కోర్టు

### ప్రాంతాల వారీగా నేరాన్ని నిర్ధారించలేమని వ్యాఖ్య

న్యూఢిల్లీ,ఫిబ్రవరి27 ఢిల్లీ లిక్కర్ కేసులో 'సౌత్ గ్రూప్' పేరుపై సీబీఐ కోర్టు తీవ్ర అభ్యంతరం తెలిపింది. లిక్కర్ కేసులో కొంతమంది నిందితులను వారి ప్రాంతాన్ని ఆధారంగా చేసుకుని 'సౌత్ గ్రూప్' అని పిలవడం సరైన పద్ధతి కాదని న్యాయస్థానం హెచ్చరించింది. 'సౌత్ గ్రూప్' అనే పదానికి చట్టంలో ఎలాంటి ఆధారం లేదని స్పష్టం చేసింది. నేరం నిరూపించడానికి ప్రాంతం లేదా వారు ఎక్కడి వాళ్లు అన్నది సంబంధం లేదని తేల్చిచెప్పింది. మరి మిగతా నిందితులను 'నార్త్ గ్రూప్' అని ఎందుకు పేరు పెట్టలేదని... ఇది ఒకపక్షపాతంగా కనిపిస్తోందని మందలించింది. ప్రాంతం ఆధారంగా ఇలా పిలవడం వల్ల ప్రజల్లో, కోర్టులో కూడా ఒక తప్పుడు భావన కలుగుతుందని సీబీఐ కోర్టు అభిప్రాయపడింది. క్రిమినల్ కేసులు వ్యక్తి చేసిన పనిపై ఆధారపడి ఉండాలని, అతను ఎవరు..?, ఎక్కడి వాళ్లు,? అన్నవిషయంపై కాదని స్పష్టం చేసింది. నిందితుడిని అతని చర్యల ఆధారంగా మాత్రమే విచారించాలని సూచించింది. అతని జాతి, ప్రాంతం, జాతీయత వంటి అంశాలను ఈ కేసులోకి లాగడం తగదని పేర్కొంది. ఇలా చేయడం న్యాయమైన విచారణ హక్కుకు విరుద్ధమని తెలిపింది. అమెరికా కోర్టు ఇచ్చిన ఒక తీర్పును కూడా ఉదాహరణగా సీబీఐ కోర్టు ప్రస్తావించింది. జాతి లేదా జాతీయత ఆధారంగా నిందితులను పిలవడం తప్పని అక్కడ కూడా చెప్పారని న్యాయస్థానం గుర్తు చేసింది. ఇకపై చార్జ్‌షీట్లు తయారు చేసే సమయంలో దర్యాప్తు సంస్థ చాలా జాగ్రత్తగా ఉండాలని సీబీఐ కోర్టు హెచ్చరికలు జారీ చేసింది. నిందితుల గురించి తటస్థంగా, సాక్ష్యాల ఆధారంగా మాత్రమే రాయాలని సూచించింది. ప్రాంతం, గుర్తింపు వంటి అంశాలను ఉపయోగించడం మానుకోవాలని మందలించింది. నిందితుడు చేసిన నేరాన్ని మాత్రమే చూడాలని.. అతను ఎక్కడి వారన్నది కాదని సీబీఐ కోర్టు స్పష్టం చేసింది.

## అఫ్గాన్‌పై వైమానిక దాడులు ప్రారంభం

➢ మొదటి పేజి తరువాయి

కాందహార్, పక్తియా ప్రావిన్స్‌లలో వైమానిక దాడులు జరిగాయని అఫ్గాన్ ప్రభుత్వ అధికార ప్రతినిధి జబీహుల్లా తెలిపారు. అయితే, ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని వెల్లడించారు. పాక్‌పై చేపట్టిన దాడుల్లో 55 మంది ఆ దేశ సైనికులు చనిపోయారని అఫ్గాన్ ప్రకటించింది. అయితే, ఇస్లామాబాద్ దీన్ని తోసిపుచ్చింది. ఘర్షణల్లో ఇద్దరు పాక్ సైనికులు మరణించారని, మరో ముగ్గురు గాయపడ్డారని పేర్కొంది. ఇస్లామాబాద్ సైనికుల నిర్బంధంపై అఫ్గాన్ చేసిన ప్రకటనను పాక్ ప్రభుత్వ ప్రతినిధి మోషరఫ్ అలీ జైదీ ఖండించారు. అఫ్గాన్ సైనికులే 133 మంది మరణించారని.. 200 మందికి పైగా గాయపడ్డారన్నారు. తొమ్మిది మంది సైనికులను నిర్బంధించినట్లు తెలిపారు. ఇటీవల తమపై జరిగిన వైమానిక దాడులకు ప్రతీకారంగా పాక్‌పై అఫ్గాన్ విరుచుకుపడింది. ఇది ఇరుదేశాల మధ్య తాజా ఉద్రిక్తతలకు దారితీసింది. కాబుల్, పక్తియా, కాందహార్‌లోని పలు నగరాలపై వైమానిక దాడులు చేపట్టింది. రెండు దేశాల సరిహద్దుల్లో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో 'సూసైడ్ స్క్వాడ్' అంటూ అఫ్గాన్ మీడియా విడుదల చేసిన చిత్రం ఆందోళన కలిగిస్తోంది. బక్తర్ న్యూస్ ఏజెన్సీ ఈ చిత్రాన్ని షేర్ చేసింది. వారంతా సూసైడ్ బాంబర్ల బెటాలియన్ అని భద్రతా వర్గాలను ఉటంకిస్తూ పేర్కొంది. వారంతా పేలుడు పదార్థాలు అమర్చిన దుస్తులు, కారు బాంబులతో ప్రధాన ప్రాంతాలను టార్గెట్ చేసేందుకు సిద్ధంగా ఉన్నారని వెల్లడించింది. మరోవైపు, పక్తియా, పక్తికా, ఖోస్ట్ వంటి సరిహద్దు ప్రావిన్సుల్లో పాక్ దాడులను ఎదుర్కొంటున్నామని తాలిబన్ ప్రతినిధి వెల్లడించారు. గురువారం పాక్ సైనిక స్థావరాలపై అఫ్గానిస్థాన్ దాడులు చేయడంతో తాజా ఘర్షణలు చెలరేగాయి. తాము చేసింది ప్రతీకారదాడులేనని తాలిబన్లు ప్రకటించుకున్నారు. ఆ వెంటనే పాక్ యుద్ధాన్ని ప్రకటించింది. దీంతో రెండువైపులా భారీ నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. ఇక రెండు దేశాల మధ్య సయోధ్య కుదిర్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఇరాన్ ముందుకొచ్చింది. పాకిస్థాన్ దాడులతో అఫ్గాన్ ప్రజలు వణికిపోయారు. 'భూకంపం వచ్చిందేమోనని మేమంతా అనుకున్నాం. ఎందుకంటే కొన్నిరోజుల క్రితం కాబుల్‌లో భూకంపం వచ్చింది. తర్వాత అవి దాడులని అర్థమైంది' అని కాబుల్ నివాసి ఒకరు వెల్లడించారు.

# ప్రజలకు లబ్ది చేకూరేలా కేంద్ర ప్రాయోజిత పథకాలను

# పకడ్బందీగా జిల్లాలో అమలు చేయాలి






**పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి**

**కేంద్ర ప్రభుత్వ పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేయాలిలి**

**10 వేల ఇందిరమ్మ ఇళ్లకు స్లాబింగ్ పూర్తి**

**ఖమ్మం జిల్లా అభివృద్ధి, సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమావేశం నిర్వహించి**

**కేంద్ర ప్రభుత్వ పథకాలపై సమీక్షించిన ఎంపి, జిల్లా కలెక్టర్**



**ఖమ్మం ఫిబ్రవరి 27 (అక్షరం న్యూస్)**

ప్రజలకు లబ్ది చేకూరేలా కేంద్ర ప్రాయోజిత పథకాలను జిల్లాలో పూర్తి స్థాయిలో పకడ్బందీగా అమలు చేయాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో పార్లమెంట్ సభ్యులు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యేలు డాక్టర్ మట్టా రాగమయి, రాందాస్ నాయక్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి హాజరయ్యారు. దిశ సమావేశంలో ప్రస్తుతం వారి శాఖల పరిధిలో అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలపై జిల్లా సంక్షేమ అధికారి, జీఎం పరిశ్రమలు, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి, మున్సిపల్ కమీషనర్ లు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, పీ.డీ జాతీయ రహదారులు, పి.డి. హౌసింగ్, విద్యుత్ శాఖ, మిషన్ భగీరథ అధికారులు నివేదికలు వివరించారు. పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం స్థానంలో నూతనంగా వచ్చిన వికసిత్ భారత్ జి రామ్ జి పథకం మార్గదర్శకాలు ప్రతి ప్రజా ప్రతినిధికి అందేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అందించే మధ్యాహ్న భోజన పథకం నాణ్యతను రెగ్యులర్ గా మానిటర్ చేయాలని అన్నారు. జిల్లాలో కేంద్ర ప్రభుత్వం ద్వారా నడిచే వివిధ వైద్య సేవలలో ఉన్న ఖాళీలను తాత్కాలిక ప్రాతిపదికన భర్తీకి చర్యలు తీసుకోవాలని, ఖమ్మం ఆసుపత్రి మరమ్మత్తు, క్రిటికల్ కేర్ బ్లాక్, ఇతర మౌళిక వసతుల పనుల పురోగతి వివరాలు అందించాలని అన్నారు. జిల్లాలో ప్రైవేట్ ఆసుపత్రిలో అధికంగా సి సెక్షన్ ఆపరేషన్స్ జరుగుతున్నాయని, దీని పై కలెక్టర్ రివ్యూ నిర్వహించాలని అన్నారు. జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి పనులపై రిపోర్ట్ అందించాలని, సంబంధిత మంత్రితో సమావేశమయి నూతనంగా నిర్మించిన ఎన్ హెచ్ త్వరగా ఓపెన్ అయ్యేలా చూస్తామని అన్నారు.

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గత సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు జిల్లాలోని ఐటిఐ, డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలలోని విద్యార్థులకు పెద్ద ఎత్తున ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకాలపై విస్తృతంగా అవగాహన కల్పించామని అన్నారు. జిల్లా లో ఉన్న సెంట్రల్ టూల్ డిజైన్ సెంటర్ కు కేంద్రం నుంచి నిధులు సాధించేలా ప్రతిపాదనలు తయారు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రాబోయే రబీ సీజన్ లో ధాన్యం కొనుగోలు రవాణా కోసం వినియోగించే వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్




ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందించే మధ్యాహ్నం భోజన నాణ్యతను జిల్లా అధికారులు పర్యవేక్షించేలా చర్యలు తీసుకున్నామని, 45 లక్షల రూపాయలతో ప్రతి ప్రభుత్వ పాఠశాలకు గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని అన్నారు. వైరా మున్సిపాలిటీ పరిధిలో 3 వారాల వ్యవధిలో చెరువు పక్కన వేస్తున్న డంప్ తొలగించాలని, రోడ్డు పక్కన చెత్త డంప్ చేయరాదని అన్నారు. జిల్లాలో పోడు పట్టాలలో బోర్లు వేసుకునేందుకు కొన్ని చోట్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని వీటిని పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి అవసరమైన వసతుల అంశాలకు సంబంధించి తయారు చేసిన సంక్షిప్త నివేదిక ప్రజాప్రతినిధులకు అందించాలని, వీటిని ప్రభుత్వం ద్వారా మంజూరు అయ్యేలా ప్రజాప్రతినిధులు తమ వంతు ప్రయత్నం చేయాలని కలెక్టర్ కోరారు. జిల్లాలో 9 నుంచి 14 సంవత్సరాల వయస్సు గల బాలికలకు హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ చేపట్టేందుకు పటిష్ట కార్యాచరణ చేపట్టామని, దీని వల్ల మహిళల్లో సర్వైవల్ క్యాన్సర్ రాకుండా చేయవచ్చని తెలిపారు. ఆర్.ఓ.బీ పనులు, టోల్ టెండరింగ్ పనులు సమాంతరంగా జరగాలని అన్నారు. మార్చి 20 నాటికి జిల్లాలో అత్యధికంగా ప్రమాదాలు జరిగే 30 జంక్షన్ లలో రోడ్డు ప్రమాదాల నియంత్రణ కు అవసరమైన చర్యలు పూర్తి చేస్తామని తెలిపారు.

జాతీయ రహదారులకు సంబంధించి భూ సేకరణ చివరి దశకు చేరుకుందని, భూ సేకరణ అంశం కోర్టులో పెండింగ్ ఉన్న వాటిపై రైతులతో చర్చిస్తూ సమస్య పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 10 వేల ఇందిరమ్మ ఇండ్లు స్లాబ్ దశకు చేరుకున్నాయని, వీటిని 2 నెలల్లో పూర్తి చేసి గృహ ప్రవేశాలు చేసేలా పనిచేస్తున్నామని అన్నారు. ధంసలాపురం వద్ద అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్దిదారులకు కేటాయించి పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేసేలా కార్యాచరణ సిద్ధం చేసినట్లు తెలిపారు. వైరా పట్టణ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు అనువైన స్థలం కేటాయింపుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూలి కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం స్థానంలో నూతనంగా ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ జి రాంజీ పథకం వల్ల గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి హామీ కూలీలకు పని వేళలు ఏమైనా తగ్గాయా స్టడీ చేసి రిపోర్ట్ అందించాలని కోరారు.

జిల్లాలో మంజూరైన ఉపాధి హామీ పనులు, వాటి పురోగతి మనకు ఇంకా రావాల్సిన పెండింగ్ బకాయిల అంశం ఎప్పటి కప్పుడు ఫాలో అప్ చేయాలని అన్నారు. విద్యాశాఖ పరిధిలో అనేమియా బారిన పడే పిల్లలను గుర్తించి అవసరమైన పోషకాహారం అందేలా చూడాలని అన్నారు. ఆసుపత్రులలో సి సెక్షన్ డెలివరీ తక్కువ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఖమ్మం దేవరపల్లి ఎన్.హెచ్ ఎప్పటి వరకు ఓపెనింగ్ అవుతుందో చెప్పాలని, ఎన్.హెచ్ ఆక్రమణలకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఈవైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూలి ఆర్.ఓ.ఎఫ్.ఆర్ పట్టాలు పొందిన రైతులు బోర్లు వేసేందుకు, కరెంట్ పెట్టుకునేందుకు ఇబ్బందులకు గురి కాకుండా చూడాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు కొంత మందికి నిర్మాణం మధ్యలో ఎల్ 1 నుంచి ఎల్ 3 మార్చడం వల్ల ఇబ్బందులకు గురవుతున్నారని, మొదటి దశలో మంజూరు చేసిన ఇండ్లు వర్షాకాలం రాకముందే పూర్తయ్యే విధంగా కృషి చేయాలని కోరారు. సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ సత్తుపల్లి ఆసుపత్రి సెక్యూరిటీ గార్డ్స్ డిప్యూటేషన్ పై మరో చోట పని చేయడం వల్ల చాలా ఇబ్బందులు వస్తున్నాయని తెలిపారు. సత్తుపల్లి ఆసుపత్రికి కేటాయించిన అంబులెన్స్ డ్రైవర్ పోస్ట్ శాంక్షన్ చేయాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలకు సొంత భవనాలను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోరారు. మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ సమస్యల కారణంగా త్రాగునీటి ఇబ్బంది గ్రామాలలో ఉందని, వీటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సి.ఈ.ఓ. దీక్షా రైనా, మున్సిపల్ చైర్ పర్సన్లు, సర్పంచులు, జిల్లా అధికారులు, దిశ కమిటీ సభ్యులు, మునిసిపల్ కమీషనర్లు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## యువకులు అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని జీవనోపాధి పెంపొందించు కోవాలి




**ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్**

**భద్రాచలం ఫిబ్రవరి 27 (అక్షరం న్యూస్)**

నిరుద్యోగులైన గిరిజన యువతీ, యువకులు జీవితంలో స్థిర పడటానికి ఉన్న ఊరిలోనే కాకుండా తప్పనిసరిగా బయట ప్రపంచంలో అడుగులు వేయడానికి ఐటీడీఏ వైటిసి లో 60 రోజులపాటు డ్రోన్ సర్వీస్ ఎలక్ట్రీషియన్, డాటా ఎంట్రీ శిక్షణ పూర్తి చేసుకున్న గిరిజన యువతి యువకులు అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని జీవనోపాధి పెంపొందించు కోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ యువతీ యువకులకు సూచించారశుక్రవారం ఐటీడీఏ ప్రాంగణంలోని వైటీసీలో డాటా ఎంట్రీ, డ్రోన్ సర్వీస్ ఎలక్ట్రీషియన్ శిక్షణ పూర్తి చేసుకున్న గిరిజన యువతి యువకులకు తన ఛాంబర్ లో శిక్షణ సర్టిఫికెట్లు అందించారు. ఈ సందర్భంగా యువతీ యువకులకు కొన్ని సూచనలు ఇస్తూ ప్రస్తుతం మారుతున్న కాలాన్ని బట్టి రైతులు కూడా వివిధ పద్ధతులలో వ్యవసాయం చేసుకుంటున్నారని, అందుకు తగ్గట్టు డ్రోన్ శిక్షణ తీసుకున్న యువతీ యువకులు డ్రోన్ ద్వారా వ్యవసాయానికి కలిగే ప్రయోజనాల గురించి రైతులకు తెలియజేయాలని అన్నారు. డ్రోన్ మరియు డాటా ఎంట్రీ శిక్షణ తీసుకున్న యువతీ యువకులకు ప్రభుత్వ రంగ సంస్థలైన ఆరాధ్య ప్రైవేట్ లిమిటెడ్ భువనగిరి, ఎడిలిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ గుంటూరు, రైట్ ఇన్ఫర్మేషన్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాదు వారు ఉచిత భోజన వసతితో పాటు నెలకు 15 వేల రూపాయల వేతనముతో ఉద్యోగ అవకాశాలు కల్పించినందున,15 మంది యువతీ యువకులు ఆ సంస్థలలో పనిచేయడానికి ముందుకు వచ్చినదుకు వారిని అభినందిస్తూ అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎక్కువ శాతం వ్యవసాయానికి సంబంధించిన పంట పొలాలలోనే మీయొక్క పనులు ఉంటున్నందున రైతులతో మమేకమై వారికి నచ్చిన పద్ధతిలో విధులు నిర్వహిస్తే తప్పనిసరిగా మీ భవిష్యత్తును మీరు బాగు చేసుకున్న వారు అవుతారని అన్నారు. భవిష్యత్తులో గిరిజన యువతి యువకులు సొంతంగా చిన్న తరహా పరిశ్రమలు పెట్టుకొని ఉపాధి అవకాశాలు పొందడానికి ఐ టి డి ఏ ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏడిఎంహెచ్వో సైదులు, ఏవో సున్నం రాంబాబు, జేడీఎం హరికృష్ణ, డేటా ప్రో కంప్యూటర్ మేనేజర్ గోపీనాథ్, ఐటీ ట్రైనర్ సులోచన, సాఫ్టిక్ స్కిల్ ట్రైనర్ అరుణ, మొబలైజర్ రాహుల్, సమ్మయ్య, గిరిజన యువతి యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం కార్పొరేషన్‌కు 'పాల్వంచ' పేరు చేర్చాలి

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాసిన ఎమ్మెల్యే కూనంనేని**

**పాల్వంచ పాత వైభవం, ప్రజా ఆకాంక్షల మేరకే ఈ డిమాండ్**

**'కొత్తగూడెం - పాల్వంచ మున్సిపల్ కార్పొరేషన్'గా నామకరణం చేయాలి**

**అసెంబ్లీలో తీర్మానం చేసి పేరు మార్చాలని సీఎంకు విన్నపం**

**కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు**

**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 27 (అక్షరం న్యూస్)**

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పేరును 'కొత్తగూడెం - పాల్వంచ మున్సిపల్ కార్పొరేషన్'గా మార్చాలని కోరుతూ కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. ఇటీవల కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలతో పాటు సుజాతనగర్ మండలంలోని ఏడు పంచాయతీలను విలీనం చేసి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అయితే, ఈ నూతన కార్పొరేషన్‌కు కేవలం కొత్తగూడెం పేరు మాత్రమే ఉందని, పాల్వంచ పేరు చేర్చాలని అక్కడి ప్రజలు కోరుకుంటున్నారని, వారి మనోభావాలను గౌరవిస్తూ పేరు మార్చాలని ఎమ్మెల్యే కోరారు. పాల్వంచకు ఘనమైన చరిత్ర ఉందని, గతంలో ఇది ఒక సంస్థానంగా, ప్రత్యేక అసెంబ్లీ నియోజ కవర్గంగా విరాజిల్లిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అటువంటి చారిత్రక ప్రాధాన్యత కలిగిన పాల్వంచ పేరును కార్పొరేషన్‌లో చేర్చడం ద్వారా ఆ ప్రాంత గౌరవాన్ని, ప్రజల ఆత్మ గౌరవాన్ని కాపాడ

నట్లవుతుందని కూనంనేని పేర్కొన్నారు. కార్పొరేషన్ పేరు మార్పు విషయంలో పాల్వంచ ప్రజల కోరిక అత్యంత సమంజసమని, ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తక్షణమే అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. త్వరితగతిన 'కొత్తగూడెం-పాల్వంచ మ[illegible] ...లు



# చెంచు పెంటల్లో ఇందిరమ్మ గృహాలు మంజూరు

**-చెంచుపెంటలో ఇంటింటి సర్వే ను సమర్ధవంతంగా పూర్తి చేయాలి**

**-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 27 (అక్షరం న్యూస్)**

చెంచు పెంటల్లో ఆదివాసీ చెంచులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు, ప్రధానమంత్రి జనధన్ పథకంలో కేటాయించిన లబ్ధిదారుల ఇండ్లను, రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ స్వచ్ఛంద సంస్థ తో నిర్మాణాలను ఎంవోయూ కుదుర్చుకుని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు.

శుక్రవారం కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ తన ఛాంబర్ లో ఐటీడీఏ, గృహ నిర్మాణా శాఖల అధికారులు, ఆర్ డి టి సంస్థ ప్రతినిధులతో కలెక్టర్ చెంచుల ఇండ్ల నిర్మాణాలు, చెంచు ప్రజల సమగ్ర సర్వే నిర్వహణపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చెంచు పెంటల్లో చెంచు ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినప్పటికీ ఆర్థిక స్తోమత లేకపోవడంతో స్వయంగా ఇండ్లు నిర్మించుకోలేకపోతున్నందున అర్హులైన చెంచు ప్రజలకు ఇల్లు నిర్మించాలని ఉద్దేశంతో ఆర్డిటి సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇండ్ల నిర్మాణాలను రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల మెరకే ఇందిరమ్మ ఇండ్లను వేగవంతం చేయాలని సంస్థ ప్రతినిధులకు సూచించారు.

ఒక్కో ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు చొప్పున నిర్మాణ సంస్థకు చెల్లింపులు నేరుగా లబ్ధిదారుల తో కాకుండా ఐటీడీఏ ద్వారా చెల్లించేలా అందుకు అవసరమైన ఎంవోయూను నిబంధనలను అనుసరిస్తూ ఆ మేరకు కుదుర్చుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఐదు జిల్లాల పరిధిలో లబ్ధిదారులైన చెంచులకు 1488 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని, నాగర్ కర్నూల్ జిల్లాలో 536 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని ఆయా మంజూరైన ఇండ్లను నిర్మించి వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.అదేవిధంగా ఐటీడీఏ పరిధిలోని 5 జిల్లాల పరిధిలో 2156 చెంచుపెంటల్లో నివసించే ప్రజల సమగ్ర సర్వేను నిర్వహించి అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఆర్ డి టి సంస్థ ప్రతినిధులకు సూచించారు.

సర్వేలు 42 అంశాలను పరిగణనలోకి తీసుకుని క్షేత్రస్థాయిలో ప్రతి ఇంట్లో నివసించే ప్రజలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రతి ఒకరికి ఆధార్, రేషన్ కార్డు, జన్ మన్ కార్డ్, ఆయుష్మాన్ భారత్, కిసాన్ కార్డ్, తదితర అన్ని ప్రభుత్వ పథకాల కు సంబంధించిన కార్డులు ప్రతి ఒక్కరికి అందించేందుకు అనుగుణంగా రానున్న మాసం రోజుల్లో క్షేత్రస్థాయిలో సర్వేలు నిర్వహించి ప్రభుత్వ సైట్ లో అప్లోడ్ చేయాలని ఆర్డిటి సంస్థ ప్రతినిధులకు కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా గృహ నిర్మాణ సంస్థ పిడి సంగప్ప, ఐటీడీఏ మేనేజర్ జాఫర్ హుస్సేన్, ఆర్డిటి సంస్థ హ్యాబిటేషన్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, భవ్య నారాయణ, నాగరాజు, రామ్మోహన్, రాధ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ప్రాణం విలువైనదే: వికారాబాద్ జిల్లా ఎస్ పి.






**వికారాబాద్ (అక్షరం న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర డీజీపీ రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 'అరైవ్ -- అలైవ్ (ఇూతీతీఱవ ూశ్రీఱవ)' కార్యక్రమంలో భాగంగా, శుక్రవారం పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని శారద గార్డెన్స్‌లో భారీ రోడ్డు భద్రత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ముఖ్య అతిథిగా హాజరై, కొడంగల్ చౌరస్తా నుండి శారద గార్డెన్ వరకు ర్యాలీ నిర్వహించి,ఇట్టి అవగాహనా కార్యక్రమం లో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా పరిగి సబ్ డివిజన్ పరిధిలోని వివిధ రవాణా సంఘాలకు చెందిన డ్రైవర్లకు ప్రముఖ కంటి ఆసుపత్రి మాక్స్ విజన్ సౌజన్యంతో ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా కళ్లజోడులను పంపిణీ చేశారు. డ్రైవర్ల ఆరోగ్య సంరక్షణే రహదారి భద్రతకు మూలమని ఈ సందర్భంగా ఎస్పీ స్పష్టం చేశారు.

ఈ సదస్సులో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రతి పౌరుడు క్షేమంగా తన గమ్యస్థానానికి చేరుకోవాలనే లక్ష్యంతోనే 'అరైవ్ -- అలైవ్' కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల వల్ల అనేక కుటుంబాలు అనాథలవుతున్నాయని, ముఖ్యంగా వృత్తిపరమైన డ్రైవర్లు తమ ఆరోగ్యం పట్ల, ముఖ్యంగా కంటి చూపు పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

"నిద్రలేమి, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, మొబైల్ ఫోన్ వినియోగం మరియు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన లేకపోవడమే మెజారిటీ రోడ్డు ప్రమాదాలకు కారణం. వాహనం నడిపే సమయంలో క్రమశిక్షణ పాటిస్తే మన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడగలము" అని డ్రైవర్లను ఉద్దేశించి తెలిపారు.

కంటి చూపులో లోపాలు ఉన్న డ్రైవర్లకు ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రమాదాల ముప్పు ఎక్కువగా ఉంటుందని, అందువల్ల క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, సూచించిన కళ్లజోడులను తప్పనిసరిగా వినియోగించాలని ఎస్పీ కోరారు. హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరి చేయడంతో పాటు, వాహనాలకు రిఫ్లెక్టర్ స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని సూచించారు.

ఈ భారీ అవగాహన కార్యక్రమంలో ఆటో, కార్, బస్సు, లారీ మరియు హెవీ వెహికల్ డ్రైవర్ యూనియన్ సభ్యులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, యువతతో పాటు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. డ్రైవర్లతో రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించడంతో పాటు, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్,మునిసిపల్ చైర్మన్ వేంకటేష్, పరిగి డీఎస్పీ శ్రీనివాస్,పరిగి ఎమ్మార్వో వెంకటేశ్వరి, సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,పరిగి ఆర్టీవో వీరేందర్ నాయక్,పరిగి , ఆర్టీసీ డిఎం కృష్ణమూర్తి ,జిల్లా పోలీస్ ప్రసిడెంట్ ఆశోక్, పరిగి సబ్ డివిజన్ ఎస్.ఐ లు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గ్రామ ప్రతిష్టను కాపాడుతూనే సర్పంచులు పాలనకొనసాగించాలి

**-మౌలిక సదుపాయాల కల్పనలో సర్పంచులే సుప్రీంలు**

**-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 27 (అక్షరం న్యూస్)**

పంచాయతీ పరిధిలోని గ్రామాల అభ్యున్నతి, సమస్యల పరిష్కారం,గ్రామ ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన వంటి ప్రధాన నిర్ణయాలలో సర్పంచ్‌లే సుప్రీంగా వ్యవహరించాలని,గ్రామఅభివృద్ధి కార్యక్రమాల్లో సర్పంచ్‌లు ముందుండి నాయకత్వం వహించాలని గ్రామాల అభివృద్ధితో పాటు గ్రామ ప్రతిష్టను పెంచేలా పనిచేయాలని,ప్రజలకు మెరుగైన సేవలు అందించడం ద్వారా తమ వ్యక్తిగత గౌరవాన్ని పెంపొం దించుకోవాలని నూతన సర్పంచ్‌లకు జిల్లా కలెక్టర్ బాదావత్‌దిశానిర్దేశం చేశారు.శుక్రవారం అచ్చంపేట డివిజన్ పరిధిలోని 137 గ్రామాలకు చెందిన నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు జిల్లా కేంద్రంలోని ఐడిఓసి ప్రధాన సమావేశ భవనంలో నిర్వహించిన 3వ,విడత శిక్షణా తరగతులను కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్‌మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశస్థాయిలో ప్రధానమంత్రి,రాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రి, జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ లకు ఏలాంటి బాధ్యతలు ఉంటాయో,ఆవిధంగా బాధ్యతతో గ్రామ స్థాయిలో సర్పంచులను నేరుగా ప్రజలే ఎన్నుకునే విధంగా రాజ్యాంగం ఈ అవకాశాలను కల్పించిందన్నారు.

గ్రామ ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు సర్పంచులు ఎలాంటి రాజకీయ పార్టీలకు తావు ఇవ్వకుండా తమ పరిపాలనను ప్రతి పేద ప్రజల అభ్యున్నతికి పాటుపడేలా ఉండాలని,సర్పంచుల స్థాయిలో వచ్చే గౌరవం మర్యాదలతో వ్యక్తిగత రాజకీయం అభ్యున్నతికి దోహదప డతాయని కలెక్టర్ తెలిపారు.మహిళా సర్పంచుల స్థానాల్లో కుటుంబ జోక్యం లేకుండా మహిళా సర్పంచులు నాయకత్వ పటిమలను పెంపొందించుకోవాలని అన్నారు.తాగునీరు,పారిశుద్ధ్యం,రహదారులు, విద్య,వైద్యం మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని,పాఠశాలలు,అంగన్వాడి కేంద్రాలను నిరంతరం పర్యవేక్షిస్తూ లోటుపాట్లు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించేందుకు కృషి చేయాలని మార్గనిర్దేశం చేశారు.పాలనలో కుటుంబ సభ్యుల జోక్యానికి అవకాశం ఇవ్వకుండా,ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పనిచేయాలని,గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ సమన్వయంతో ముందుకు సాగాలని,ప్రజలతో మమేకమై పారదర్శకంగా పాలన సాగించాలని, గ్రామంలో ఉన్న పరిస్థితులపై పూర్తి అవగాహనఏర్పర్చుకుంటే సమస్యలను పరిష్కరించేందుకు వీలుంటుందని,పన్నులు,ఇతర వనరుల ద్వారా ఆదాయ వనరులపై దృష్టిని కేంద్రీకరించాలని, ఆదాయం సమకూరితే ప్రజోపయోగ పనులను చేపట్టి మౌలిక సదుపాయాలను మరింతగా మెరుగుపర్చుకోవచ్చన్నారు.వినూత్న ఆలోచనలతో పల్లెల ప్రగతికి పాటుపడుతూ మంచి గుర్తింపు పొందాలని,నిధులను,విధులను సక్రమంగావినియోగిస్తూ అందరి సమన్వయంతో గ్రామాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలన్నారు.

ప్రజల అవసరాలను గుర్తిస్తూ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలుచేయాల్సిన గురుతర బాధ్యత సర్పంచుల పై ఉందని కలెక్టర్ సూచించారు.3 విడతలో అచ్చంపేట,అమ్రాబాద్, ఉప్పునుంతల,బల్మూర్,లింగాల మరియు పదర మండలాలకు చెందిన 137 మంది సర్పంచ్‌లకు ఐదు రోజులపాటు శిక్షణ అందించనున్నట్లు తెలిపారు.పంచాయతీరాజ్ చట్టం,గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలు విధానం,ఆర్థిక నిర్వహణ, సామాజిక బాధ్యతలు,పారదర్శక పాలన వంటి అంశాలపై అవగాహన కల్పించనున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం,డిప్యూటీ సీఈఓ గోపాల్ నాయక్, డి.ఎల్.పి.ఓలు,ఎంపీడీవోలు,నూతన సర్పంచులు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# నూతన కన్వెన్షన్ హాల్‌ను ప్రారంభించిన అడిషనల్ డీజీపీ





**జోగులాంబ గద్వాల ఫిబ్రవరి 27 (అక్షరం న్యూస్)**

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం పదవ బెటాలియన్ లో ఆధునిక సౌకర్యాలతో నిర్మించినటువంటి నూతన కన్వెన్షన్ హాల్ ను తెలంగాణ డిజిపిసంజయ్ కుమార్ జైన్ ఐపీఎస్ ఘనంగా ప్రారంభించారు. అదేవిధంగా కొత్తగా నిర్మించిన స్కూల్ వేదిక మరియు టెన్నిస్ కోర్టును కూడా ప్రారంభించారు. త్వరలో నిర్మించబోయే 30 షాపింగ్ కాంప్లెక్స్‌కు భూమి పూజ నిర్వహిం చారు.ఈ సందర్భంగా బెటాలియన్ సిబ్బందితో సమావేశమై, ఈ సదుపాయాలు సిబ్బంది సంక్షేమం వారి కుటుంబ సభ్యుల సౌకర్యాలు మరియు బెటాలియన్ సమగ్ర అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని వివరించారు.భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని బెటాలియన్ కమాండెంట్ ఎం.జయరాజు కి సూచనలు చేశారు.

తన ప్రసంగంలో అడిషనల్ డీజీపీ ఇటీవల జడ్చర్ల గొల్లపల్లి చెరువులో మునిగిన ఇద్దరు వ్యక్తుల మృతదేహాలను గుర్తించి వెలికితీసిన ఎస్‌డీఆర్ఎఫ్ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా,ఇటీవల నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థానిక మరియు మున్సిపల్ ఎన్నికల్లో విజయవంతంగా విధులు నిర్వహించిన సిబ్బందిని ప్రశంసించారు.గోవా రాష్ట్రంలో జరిగిన పరేడ్‌లో పాల్గొని ప్రతిష్టాత్మకంగా పూర్తి చేసినందుకు మరియు బీహార్ రాష్ట్రంలో నిర్వహించిన సాధారణ ఎన్నికల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించినందుకు కూడా బెటాలియన్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమానికి గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు హాజరై ప్రసంగించారు. నూతనంగా ప్రారంభించిన ఈ సౌకర్యాలు బెటాలియన్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన తెలిపారు.

బెటాలియన్‌లో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సంతృప్తి వ్యక్తం చేసిన అడిషనల్ డీజీపీ సంజయ్ కుమార్ జైన్ కమాండెంట్ ఎం. జయరాజు మరియు సిబ్బందిని అభినందించారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు.

ఈ సందర్భంగా అసిస్టెంట్ కమాండెంట్లు శ్రీ నరేందర్ రెడ్డి మరియు పాణి కి ఉత్కృష్ట సేవ పథకాలు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు నరసింహారాజు,ఆర్పి సింగ్,ధర్మారావు,రాజేశం, రాజు తదితర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



**'అర్రైవ్ అలైవ్' కార్యక్రమానికి**

# విశేష స్పందన

**మహబూబ్‌నగర్ ఫిబ్రవరి 27 (అక్షరం న్యూస్)**

రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో "అర్రైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మహబూబ్‌నగర్ పట్టణంలోని ఏం.వి.ఎస్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ డి. జానకి హాజరై మాట్లాడారు. రోడ్డు భద్రత కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం, డ్రంక్ అండ్ డ్రైవ్ నివారణ, ట్రిపుల్ రైడింగ్‌కు దూరంగా ఉండడం, రాష్ డ్రైవింగ్, ఓవర్ స్పీడ్ వంటి ప్రమాదకర అలవాట్ల వల్ల కలిగే అనర్థాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు వివరించారు.ఇటీవల జిల్లాలో చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదాల విశ్లేషణను ఉదాహరణలతో వివరిస్తూ, చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణ నష్టానికి దారితీస్తుందని స్పష్టం చేశారు. ఒక ప్రమాదం వల్ల కేవలం బాధితుడు మాత్రమే కాదు, రెండు కుటుంబాలు తీవ్ర మానసిక, ఆర్థిక ఇబ్బందులకు గురవుతాయని తెలిపారు.యువతలో వాహనాలు నడపడం ఉత్సాహంగా అనిపించినా, భద్రతా చర్యలు తీసుకోకుండా డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమని హెచ్చరించారు. మన ప్రాణాలే కాకుండా ఇతరుల ప్రాణాలు కూడా విలువైనవని గుర్తుంచుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటిస్తేనే ప్రమాదాలకు చెక్ పెట్టవచ్చని తెలిపారు. ఈ



# ఆసుపత్రి నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి





**వరంగల్ ఎంపీ కడియం కావ్య**
**మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనుల పరిశీలన**

**వరంగల్ (అక్షరం న్యూస్):**
వరంగల్ మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని వరంగల్ ఎంపీ కడియం కావ్య అన్నారు. ఈ మేరకు నిర్మాణంలో ఉన్న మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ సత్య శారదతో కలిసి శుక్రవారం పరిశీలించారు. అనంతరం ఆసుపత్రి అభివృద్ధి పనులపై ఎంజీఎం సూపరింటెండెంట్, ఎల్ అండ్ టీ అధికారులు, ఆర్ అండ్ బీ, విద్యుత్ శాఖ, జీడబ్ల్యూఎంసీ, ఫైర్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆసుపత్రి నిర్మాణ పురోగతిని అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరంగల్ మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్మిస్తున్నారని తెలిపారు. త్వరలో పనులు పూర్తి చేసి, ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా వేగంగా పూర్తి చేయాలని, రోగులకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తూ నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఉత్తర తెలంగాణ ప్రజల వైద్య అవసరాల కోసం నిర్మిస్తున్న వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ త్వరలోనే అందుబాటులోకి రానుందని తెలిపారు. ఉత్తర తెలంగాణకు తలమానికంగా నిలిచే ఈ ఆసుపత్రి ద్వారా వరంగల్‌తో పాటు పలు జిల్లాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో భవన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. త్వరలోనే ఓపీ, ఐపీ వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని వెల్లడించారు. ఆసుపత్రికి సరిపడ డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, పారా మెడికల్ సిబ్బంది సేవలందించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రధానంగా ఎమర్జెన్సీ సేవలు, 16 అంతస్తుల్లో ఏర్పాటు చేస్తున్న బెడ్లకు ఆక్సిజన్ లైన్లు, ఫైర్ సేఫ్టీ వ్యవస్థ, సెంట్రల్ ఏసీ లైన్, విద్యుత్ సరఫరా, నీటి పైప్‌లైన్ కనెక్షన్లు, క్యాన్సర్ విభాగానికి రేడియేషన్ థెరపీ కోసం ప్రత్యేక బంకర్లు, ఔట్ పేషెంట్ డిపార్ట్‌మెంట్ సేవలు, ఆడిటోరియం, ఆపరేషన్ థియేటర్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పూర్తిస్థాయిలో ప్రారంభమైతే ఉత్తర తెలంగాణ ప్రజలకు హైదరాబాద్ స్థాయి వైద్య సేవలు వరంగల్‌లోనే అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఈ రాఘవరెడ్డి, ఆర్ అండ్ బి ఈఈ రాజేందర్, ఎల్ అండ్ టీ ప్రాజెక్టు మేనేజర్ శ్రవణ్ కుమార్, ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ హరీశ్ చంద్రారెడ్డి, ఆర్ఎంవో అశ్విన్ కుమార్, జిల్లా ఫైర్ అధికారి శ్రీధర్ రెడ్డి, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ గీతం రెడ్డి, ఆర్ అండ్ బి ఈఈ ఎలక్ట్రికల్ నర్సయ్య, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మున్సిపల్ కార్పొరేషన్ రవికుమార్, తహసీల్దార్ శ్రీకాంత్ పలు శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నగరపాలక సంస్థ మేయర్ డిప్యూటీ మేయర్ పదవి ప్రమాణ స్వీకారం





**మహబూబ్ నగర్ ఫిబ్రవరి 26 (అక్షరం న్యూస్)**
మహబూబ్ నగర్ నగరపాలక సంస్థ మేయర్, డిప్యూటీ మేయర్ మరియు కార్పోరేటర్ల పదవీ ప్రమాణస్వీకార కార్యక్రమం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, నూతనంగా పదవీబాధ్యతలు స్వీకరించిన మేయర్ గుమాల .మమత శ్రీనివాస్ , డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి ని మరియు కార్పోరేటర్లను ఘనంగా సన్మానించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల విశ్వాసానికి తగిన విధంగా పారదర్శకంగా, అభివృద్ధి దిశగా, ప్రజాసేవలో నిబద్ధతతో పని చేయాలని సూచించారు. మహబూబ్ నగర్ నగర అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇంచార్జీ గోనెల శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , ఎన్ పి వెంకటేష్, డిసిసి ఉపాధ్యక్షులు సత్తూరు చంద్రకుమార్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు అజ్మత్ అలి, ఐఎన్టీయుసి రాములు యాదవ్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రామాంజనేయులు రెడ్డి, కార్పోరేటర్లు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## ముందుగా మనం భారతీయులం

**గీతం ఫెస్ట్ లో ప్రముఖ సినీ దర్శకుడు బోయపాటి శ్రీను**

**సంగారెడ్డి ఫిబ్రవరి 26 (అక్షరం న్యూస్)**
మనం ఏ ప్రాంతం, కులం, భాష ఏదైనా, ముందుగా మనమంతా భారతీయులమని, అది నేటి యువత గుర్తెరిగి మసలుకోవాలని ప్రముఖ సినీ దర్శకుడు బోయపాటి శ్రీను హితబోధ చేశారు. హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న వార్షిక వేడుక ప్రమాణ–2026 ప్రారంభోత్సవంలో శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. భారతీయులుగా మనమంతా గర్వించాలని, ప్రపంచానికే దారిచూపిన, దిశా–నిర్దేశనం చేసిన దేశం మనదన్నారు. రాళ్ళను నీటిపై తేలేలా చేసినా, నీటితో దీపాలు వెలిగించినా, రాళ్ళలో నుంచి రాగాన్ని పలికించినా.. అది భారతీయులకే సాధ్యమని చెప్పారు. మనం విశ్వగురువుగా ఎదుగుతున్నామంటే, దానికి కారణం మన సంస్కృతి, ధర్మమని ఆయన పేర్కొన్నారు. సెల్ ఫోన్ చేతులో ఉన్న ప్రతి విద్యార్థి ముంగిట యావత్తు ప్రపంచం ఉంటుందని, ఆ జ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలే తప్ప, అది ప్రగతికి ప్రతిబంధకంగా మారకూడదని బోయపాటి శ్రీను హెచ్చరించారు. అలాగే అందివస్తున్న అధునాతన సాంకేతికత, కృత్రిమ మేధస్సు (ఏఐ) రెండువైపులా పదునున్న కత్తి వంటిదని, దాన్ని మన పురోగతికే జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచించారు. అలాగే సామాజిక మాధ్యమం (సోషల్ మీడియా) ఎంతవరకు వాడాలనే దానిపై ప్రతి విద్యార్థికీ ఓ అవగాహన ఉండాలని పేర్కొన్నారు. గీతం, హైదరాబాదు ప్రాంగణానికి, తనకూ అనుబంధం ఇప్పటిది కాదని, అఖండ–1 చిత్రంలోని ఓ పాటను ఇక్కడే చిత్రీకరించామని, అప్పటినుంచి ఈ ప్రాంగణం తనదిగా మారిపోయిందని బోయపాటి చెప్పారు.




ఈ కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలతో పాటు, ప్రముఖ నేపథ్య గాయని గీతామాధురి పాటల కచేరీ, ది డెక్కన్ ప్రాజెక్ట్, ది హెడ్ లైనర్ బ్యాండ్, ఐజీ చీూచీణ్గ్ యొక్క హై–ఎనర్జీ డీజే సెట్ వంటివి విద్యార్థులను అలరిస్తున్నాయి.

# సిర్పూర్ గుట్ట వద్ద మృతదేహం గుర్తింపు

**నవంబర్‌లో గల్లంతైన వ్యక్తిగా గుర్తించిన పోలీసులు**

**నిజామాబాద్ ఫిబ్రవరి 26 (అక్షరం న్యూస్)**
మోపాల్ మండలంలోని సిర్పూర్ గ్రామ గుట్ట వద్ద శుక్రవారం ఉదయం ఒక గుర్తుతెలియని మృతదేహం లభ్యమైంది. ఉదయం సుమారు 8 గంటల సమయంలో గ్రామానికి చెందిన గొర్రెల కాపరి గొర్రెలను మేతకు తీసుకెళ్లగా గుట్ట ప్రాంతంలో మృతదేహాన్ని గమనించి వెంటనే గ్రామస్థులకు, పోలీసులకు సమాచారం అందించాడు.సమాచారం అందుకున్న మోగ్పాల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. అక్కడ లభ్యమైన దుస్తులు, వ్యక్తిగత వస్తువుల ఆధారంగా మృతుడు నవంబర్ నెలలో నమోదైన మిస్సింగ్ కేసు (క్రైం నెం. 170/2025)లో గల్లంతైన వ్యక్తి అని గుర్తించారు.మృతుడు ఈర్ల సాయిలు (64), తండ్రి లేట్ చిన్నులు, వృత్తి వ్యవసాయం, కులం ముదిరాజ్, నివాసం సిర్పూర్ గ్రామం, మోగ్పాల్ మండలానికి చెందినవారని పోలీసులు తెలిపారు.
అనంతరం సంఘటనా స్థలంలో పంచనామా నిర్వహించి, వైద్యులచే స్పాట్ పోస్ట్‌మార్టం చేయించారు. తదుపరి చట్టపరమైన ప్రక్రియలు పూర్తిచేసి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్ఐ జెడ్. సుష్మిత తెలిపారు.ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



# పెండింగ్ కేసులపై సీపీ సమగ్ర సమీక్ష



**నిజామాబాద్ ఫిబ్రవరి 26 (అక్షరం న్యూస్)**
నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేరాల నియంత్రణ, పెండింగ్ కేసుల పురోగతిపై పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య సమగ్ర సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు.
నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్లలో పెండింగ్‌లో ఉన్న కేసులపై విశ్లేషణ చేసి అధికారులకు కీలక సూచనలు చేశారు. సమావేశంలో అన్ని డివిజన్ల ఏసీపీలు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సీఎంఆర్ కేసుల్లో వేగం అవసరం
సీఎంఆర్ కేసుల్లో దర్యాప్తును వేగవంతం చేయాలని, సాక్ష్యాల సేకరణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని కమిషనర్ ఆదేశించారు. కోర్టుల్లో కేసుల ప్రాసిక్యూషన్ బలోపేతం చేయాలని, ఎక్కువకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను ప్రాధాన్యంగా తీసుకుని త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. కేసుల పురోగతిని తరచూ సమీక్షిస్తూ బాధ్యతాయుతంగా పనిచేయాలని అధికారులకు స్పష్టం చేశారు.

వైట్ కాలర్ నేరాలపై కట్టుదిట్టమైన చర్యలు

నిజామాబాద్‌లో పెరుగుతున్న వైట్ కాలర్ నేరాలపై ప్రత్యేకంగా చర్చించారు. సైబర్ మోసాలు, బ్యాంకింగ్ ఫ్రాడ్‌లు, ఆర్థిక నేరాలు, నకిలీ పత్రాల తయారీ వంటి అంశాలపై కేసుల నమోదు, దర్యాప్తు పురోగతి, నివారణ చర్యలపై మార్గనిర్దేశం చేశారు. ప్రత్యేక బృందాల ఏర్పాటు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, ప్రజల్లో అవగాహన కార్యక్రమాల నిర్వహణకు ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు త్వరిత న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రణాళిక

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి పెట్టాలని కమిషనర్ పేర్కొన్నారు. ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాల్లో బ్లాక్ స్పాట్లను గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. హైవేలను కలుపుతున్న లింక్ రోడ్లపై స్పీడ్ బ్రేకర్లు వేయడం, రోడ్డుకు అడ్డుగా ఉన్న పొదలను తొలగించడం వంటి చర్యలు చేపట్టాలని తెలిపారు. రోడ్డు ఇంజనీరింగ్ లోపాలు ఉంటే నేషనల్, స్టేట్ హైవే అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు.
అలాగే ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం, ఓవర్ స్పీడ్, త్రిబుల్ రైడింగ్, మైనర్ల వాహన వినియోగంపై ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టాలని సూచించారు. రోడ్డు భద్రతా నిబంధనలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు.
ఈ సమావేశంలో అదనపు డీసీపీ (అడ్మిన్) జి. బస్వా రెడ్డి, నిజామాబాద్ ఏసీపీ బి. ప్రకాష్, బోధన్ ఏసీపీ శ్రీనివాస్, ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర రెడ్డి, సీటీసీ ఏసీపీ రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, సీసీఆర్బీ సీఐ రమేష్, అంజయ్య, ఎంఎటిఓ శేఖర్ బాబు, మహిళా పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ శ్రీలత, సీఐలు, ఎస్సైలు, ఐటీ కోర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పలు పోలీస్ స్టేషన్లల్లో ఎస్పీ ఆకస్మిక తనిఖీ






**కామారెడ్డి ఫిబ్రవరి 26 (అక్షరం న్యూస్)**

బాన్సువాడ పోలీస్ స్టేషన్ మరియు ఎల్లారెడ్డి డిఎస్పీ కార్యాలయాలను ఆకస్మికంగా సందర్శించి, నేరాల నియంత్రణ, ప్రజల భద్రత మరియు పోలీస్ సేవల పనితీరుపై కీలక సూచనలు జారీ చేశారు.
ఈ సందర్శనలో జిల్లా ఎస్పీ అధికారులు పోలీస్ స్టేషన్లలో తక్షణ చర్యలు, రాత్రి గస్తీ పెంపు, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన దర్యాప్తు, మరియు బాధితుల పట్ల మర్యాదా ప్రవర్తనకు అధికారులను ఆదేశించారు.
అలాగే, టెక్నాలజీ వినియోగం ద్వారా నేర పరిశోధన వేగవంతం చేయడం, పోలీస్ సేవల నాణ్యతను మెరుగుపరచడం ముఖ్యంగా గుర్తుచేయబడ్డాయి.
ఇట్టి కార్యక్రమంలో బాన్సువాడ డిఎస్పీ బి. విఠల్ రెడ్డి, ఎల్లారెడ్డి డిఎస్పీ ఎస్. శ్రీనివాస్ రావు, బాన్సువాడ ఎస్ హెచ్ ఓ శ్రీధర్, బాన్సువాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తిరుపయ్య, బిచ్కుంద సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి, ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజారెడ్డి మరియు ఇతర ఎస్ఐలు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర పద్మశాలి ఉద్యోగుల సంఘం క్యాలెండర్--2026 ఆవిష్కరణ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /27 ఫిబ్రవరి/ అక్షరం న్యూస్:

జిల్లాలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి ఉద్యోగుల సంఘం క్యాలెండర్--2026ను శుక్రవారం ఘనంగా ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర పద్మశాలి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ మరియు సంఘం అసోసియేట్ అధ్యక్షులు గొట్టిముక్కుల మహేందర్ క్యాలెండర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమం తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ ఆపరేషనల్ సర్కిల్ కార్యాలయం, లక్ష్మీదేవిపల్లి వద్ద నిర్వహించబడింది. ఈ సందర్భంగా గొట్టిముక్కుల మహేందర్ మాట్లాడుతూ, ఉద్యోగులు సేవాభావంతో విధులు నిర్వర్తిస్తూ సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. పరస్పర సహకారంతో పనిచేసి నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు సకాలంలో అందేలా కృషి చేయాలని సూచించారు. సమాజంలోని బలహీన వర్గాలకు అండగా నిలిచే కార్యక్రమాలు చేపట్టి అందరి ప్రశంసలు పొందాలని అన్నారు .జిల్లా అధ్యక్షులు అనంతుల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, సంఘం తరపున తోటి ఉద్యోగులు, పేద విద్యార్థులు మరియు ఆర్థికంగా వెనుకబడిన పద్మశాలి కుటుంబాలకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో కూడా సంఘం ద్వారా అనేక మంది లబ్ధి పొందుతున్నారని వెల్లడించారు. ప్రతి సంవత్సరం ఉత్తమ విద్యార్థులకు పురస్కారాలు ప్రదానం చేయడం, అవార్డులు పొందిన ఉత్తమ ఉద్యోగులను సత్కరించడం జరుగుతుందని చెప్పారు. రాష్ట్ర కార్యాలయం మరియు అన్ని జిల్లా కార్యాలయాల్లో వివాహ సేవా కేంద్రాలు నిర్వహిస్తున్నామని వివరించారు. సభ్యుల సహకారంతోనే ఈ సేవా కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని అన్నారు . హైదరాబాద్‌లో సంఘానికి స్వంత కార్యాలయ భవనం ఉండి, సేవా కార్యక్రమాల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మంచి గుర్తింపు పొందుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దూలం నట్రాజ్, ఆర్గనైజేషనల్ కార్యదర్శి పసునూతి వెంకటేశ్వర్లు, కోశాధికారి పుట్ట లింగమూర్తి, ఉపాధ్యక్షులు వేముల మురళి, కొండి పద్మజ, సంయుక్త కార్యదర్శి పోరండ్ల శ్రీనివాసరావు, ఈసీ సభ్యులు దిగిదారి రాము, అంకం సంతోష్ తదితరులు మరియు ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.

# మదర్ తెరిసా ఇంజినీరింగ్ కళాశాలలో వైభవంగా "అస్త్ర" వార్షికోత్సవం



పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి 27 అక్షరం న్యూస్;

పెద్దపల్లి పట్టణంలోని Mother Teresa College of Engineering and Technologyలో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో "అస్త్ర" శీర్షికన నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే జష్ట్రఉత్ఝునెబత్ఝు ఎఅయిఝుఝు ఝుఝుఉు ఝుశీ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఏసీపీ జి. కృష్ణ, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్, ఎస్సై లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ, నైపుణ్యాలను పెంపొందించుకుంటేనే సమాజంలో ఉన్నత స్థాయికి చేరుకుంటారని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తోడుపునూరి శ్రీనివాస్ వార్షిక నివేదికను సమర్పిస్తూ గత ఏడాది విద్యార్థులు సాధించిన విద్యా, ప్లేస్‌మెంట్, క్రీడా విజయాలను వివరించారు. విద్యార్థులు ప్రదర్శించిన జానపద నృత్యాలు, నాటికలు, సంగీత ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ముఖ్య అతిథి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కళాశాల చైర్మన్ అడవల్లి నవీన్ కుమార్, డైరెక్టర్ ఎడవల్లి నవత మరియు అధ్యాపక బృందం విద్యార్థుల భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు.

డైరెక్టర్ ఎడవల్లి నవత మాట్లాడుతూ గత 27 సంవత్సరాలుగా తమ కళాశాల ఉద్యోగావకాశాలు కలిగిన కోర్సులను ప్రవేశపెడుతూ ప్రత్యేకతను చాటుకుంటోందన్నారు. చివరి సంవత్సరం విద్యార్థులకు ఉద్యోగావకాశాలు కల్పించే లక్ష్యంతో వర్క్‌షాపులు, సదస్సులు నిర్వహిస్తూ శిక్షణ--ప్లేస్‌మెంట్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు నాలుగు సార్లు గోల్డ్ మెడల్స్ సాధించామని, గత సంవత్సరం గోల్డ్ మెడల్ పొందిన విద్యార్థిని కుమారపు రవళిని ఎమ్మెల్యే చేతుల మీదుగా సన్మానించామని పేర్కొన్నారు. ఎంపీసీతో పాటు బైపీసీ విద్యార్థులకు కూడా కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. బయోటెక్నాలజీ, ఫార్మాస్యూటికల్ ఇంజినీరింగ్, బయో మెడికల్ ఇంజినీరింగ్ వంటి ప్రత్యేక కోర్సులు అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 'అరైవ్--అలైవ్' రెండో విడతలో పోలీస్ డ్రైవర్లకు కంటి వైద్య శిబిరం

**"రోడ్డు భద్రతలో డ్రైవర్ల కంటి చూపు కీలక పాత్ర పోషిస్తుంది" -- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూలి**

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో లయన్స్ క్లబ్ సహకారంతో 'అరైవ్--అలైవ్' రెండో విడత కార్యక్రమంలో భాగంగా పోలీస్ డ్రైవర్ల కోసం ప్రత్యేక కంటి వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా వాహనదారుల భద్రతకు



అత్యంత ప్రాధాన్యం ఇస్తున్న పోలీస్ శాఖ తమ సిబ్బంది ఆరోగ్యంపై కూడా సమాన శ్రద్ధ చూపుతోంది. రోజువారీ విధుల్లో వాహనాలు నడిపే పోలీస్ డ్రైవర్లకు స్పష్టమైన కంటి చూపు అత్యంత అవసరమైనందున ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ సిబ్బంది ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా కంటి చూపును పరీక్షించుకోవాలని సూచించారు. గతంలో వాడుతున్న కళ్ల అద్దాలు ఉంటే వాటిని పరిశీలించి అవసరమైతే మార్చుకోవాలని తెలిపారు. కంటి చూపుతో పాటు ఇతర కంటి సమస్యలు కూడా ఉండే అవకాశం ఉన్నందున వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని ఏవైనా సమస్యలు ఉంటే గుర్తించుకోవాలని సూచించారు. మెరుగైన వైద్యం కోసం పోలీస్ శాఖ తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. "రోడ్డు భద్రతలో డ్రైవర్ల కంటి చూపు కీలక పాత్ర పోషిస్తుంది. కంటి చూపు సరిగా ఉన్నవారే సమర్థవంతమైన సేవలు అందించగలరు" అని పేర్కొన్నారు. వైద్య శిబిరానికి సహకరించిన లయన్స్ క్లబ్ డాక్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు.




శిబిరంలో కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న పోలీస్ డ్రైవర్లకు నిపుణులైన వైద్యులచే సమగ్ర కంటి పరీక్షలు నిర్వహించబడ్డాయి. చూపు సమస్యలు ఉన్న వారికి ఉచితంగా కళ్ల అద్దాలు అందజేశారు. అధిక స్థాయి కంటి సమస్యలు గుర్తించిన సిబ్బందిని మెరుగైన చికిత్స కోసం ప్రత్యేక కంటి ఆసుపత్రికి రిఫర్ చేశారు.

ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ స్వయంగా సిబ్బందికి కళ్ల అద్దాలు అందజేశారు.

ఈ కార్యక్రమం ద్వారా పోలీస్ సిబ్బందిలో ఆరోగ్య అవగాహన పెంపొందించడంతో పాటు రహదారి భద్రతను మరింత బలోపేతం చేయడం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, ఏఓ శ్రీనివాస్, డాక్టర్ దుర్గ ప్రసాద్, ఆర్ఐలు శేఖర్, పెద్దన్న, మల్లేశం, వింగ్స్ ఇన్స్పెక్టర్లు బాబురావు, రమేష్ బాబు, శ్రీనివాస్, భీమేష్, సీసీ హరీష్, రాజేందర్, లయన్స్ క్లబ్ రీజినల్ చైర్మన్ మల్లికార్జున్, జోన్ చైర్మన్, సీనియర్ సభ్యులు రాజేందర్, రవీందర్ చారి, పోలీస్ సిబ్బంది మరియు సీపీఓ సిబ్బంది పాల్గొన్నారు.




# డీలర్లకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలి

- రూ.5వేలు గౌరవవేతనం చెల్లించాలి..
- పదేళ్ళ బకాయిలు ఖాతాల్లో జమచేయాలి..
- రేషన్ డీలర్ల సంక్షేమసంఘం రాష్ట్రాధ్యక్షుడు రమేష్ బాబు



పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి 27 అక్షరం న్యూస్,;

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రేషన్ డీలర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల రమేష్ బాబు డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా నూతన కార్యవర్గం ప్రమాణస్వీకార మహోత్సవం శుక్రవారం సిరి ఫంక్షన్ హాల్లో జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన రమేష్ బాబు మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర కమీషను పేరుతో కాలాయాపన చేయకుండా ఒకే కమీషన్ చెల్లించాలని, గతేడాది నుండి రేషనుషాపుల్లో మగ్గుతున్న దొడ్డుబియ్యాని ప్రభుత్వం కొనుగోలు చేయాలని, రూ.5వేల గౌరవవేతనం చెల్లించాలన్నారు. రేషనుషాపులను మిని సూపర్ మార్కెట్లుగా గుర్తించి తక్కువ ధరకే నిత్యవసర సరుకులు అందుబాటులోకి తేవాలని, డీలర్లకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, వేబ్రిడ్జీల ఏర్పాటు, కరోనాతో మరణించిన డీలర్ల కుటుంబనికి రూ.20లక్షలు పరిహారం చెల్లించాలని, అద్దె, కరెంటుబిల్లు, ఇతర ఖర్చులను ప్రభుత్వమే భరించాలని సూచించారు. ఎప్పటి కమీషన్ అప్పుడే జమచేయాలని, హైద్రాబాదులో రేషన్ భవన్ నిర్మాణం కొరకు స్థలం కేటాయించాలని, అర్హతను బట్టి డీలర్లకు పదోన్నతులు కల్పించాలని రమేష్ బాబు కోరారు. అంతకుముందు నూతన జిల్లా అధ్యక్షుడిగా మద్దెల నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా దొంకెన తిరుపతిగౌడ్ బాధ్యతలు చేపట్టారు. ఈ సమావేశంలో నాయకులు రెడ్డిమల్ల హన్మాండ్లు, ఊక శేఖరరావు, చంద్రశేఖర్, పులిమామిడి లక్ష్మినారాయణ, కిరణ్ కుమార్ రెడ్డి, చిలగాని మోహన్, పోతరాజు రమేష్, భానుచందర్ రావు, వెంకన్న, భాస్కర్ రెడ్డి, సందీప్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# బాయర్ కంపెనీ వారి బికోట వయాగో క్షేత్ర స్థాయి ప్రదర్శన



పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 27 అక్షరం న్యూస్

రాగినీడు గ్రామం నందు మేల్ ఫీమేల్ వరి పైరు లో నాటిన పదినేను రోజుల్లో బికోట వేయడం జరిగింది. మరియు వయాగో నాటిన 35 రోజుల యందు క్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది. బికోట మరియు వయాగో వాడిన పొలం లో మోగిపురుగు లేకుండా ఉండటం మరియు బలమైన వేరు వ్యవస్థ, అధిక పిలకలు ఆరోగ్య కరమైన వరి పైరు ఉండటాన్ని వివిధ సీడ్ ప్రొడక్షన్ కంపెనీ నుండి వచ్చిన ఉద్యోగులు గమనించడం జరిగింది ఈ కార్యక్రమంలో 45 మంది వివిధ సీడ్ ప్రొడక్షన్ కంపెనీ అధికారులు పాల్గొనీ బికోట మరియు వయాగో వినియోగం తో మోగి పురుగును దీర్ఘకాలం నివారణ చేయవచ్చని వరి పైరు ను చూసి హర్షం వ్యక్తం చేయడం జరిగింది. వారి యొక్క అనుభవాలను ఒకరిన్నొకరితో పంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాయర్ కంపెనీ ప్రతినిధులు విక్రమ్ రెడ్డి, భార్గవ్, సాయికృష్ణ మరియు డిస్ట్రిబ్యూటర్ మహేష్ పాల్గొనడం జరిగింది

# స్వచ్ఛ రామగుండంగా తీర్చిదిద్ది పరిశుద్ధ సిబ్బంది మరింత మెరుగ్గా పనిచేయాలి... మహంకాళి స్వామి



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

స్వచ్ఛ రామగుండంగా తీర్చిదిద్దేశీదుకు పారిశుధ్య సిబ్బంది మరింత మెరుగ్గా పని చేయాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. శుక్రవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో పారిశుధ్య విభాగం సిబ్బందితో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సానిటేషన్ సిబ్బంది,వాహనాలు సక్రమంగా సద్వినియోగం చేసుకొని గృహస్థులు చెత్త బయట పడ వేయకముందే సేకరించాలని అన్నారు. రోజు విడిచి రోజు తప్పని సరిగా ప్రతి ఇంటి నుండి చెత్త సేకరించాలని అన్నారు. మురుగు నీటి కాలువలను నిర్ణీత కాల వ్యవధి లో తప్పకుండా శుభ్రం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకట స్వామి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.వి.రామన్, డి.ఇ. శాంతి స్వరూప్, సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం, సంపత్ ,సానిటరీ జవాన్లు పాల్గొన్నారు.




# అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు సీమంతం

- **కార్పోరేటర్ శ్రీమతి కొలాని కవిత గారికి ఘన సన్మానం**

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం నగర పాలక సంస్థ 24వ డివిజన్ ఎన్ టి పి సి, పి టి ఎస్ లోని డి టైపు అంగన్వాడీ కేంద్రంలో ఈరోజు గర్భిణీ స్త్రీలకు సీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం కార్పొరేషన్ 24వ డివిజన్ కార్పొరేటర్ కొలాని కవిత ముఖ్య అతిధిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ సుజాత నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్ కొలాని కవిత గారిని శాలువా తో ఘనంగా సన్మానించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రం యొక్క ఆరోగ్యలక్ష్మి కమిటీ వేయడం జరిగింది. ఈ కమిటీకి చైర్మన్ గా కొలాని కవిత గారిని సభ్యులుగా భూలక్ష్మి,స్వాతి, రావుల సుజిత, సంతోషి, మౌనిక, స్రవంతి, సుజాత లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవకులు జనగామ తిరుపతి, ఆయా పుష్పలీల, ప్రత్యుష, అంజు, రజిత, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## వొడ్నాల శివలింగంకు ఓయూ డాక్టరేట్


కాల్వ శ్రీరాంపూర్/ఫిబ్రవరి 27/అక్షరం న్యూస్



స్మానియా యూనివర్సిటీ వాణిజ్య విభాగం నుండి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ మండల కేంద్రానికి చెందిన వొడ్నాల శివలింగం డాక్టరేట్ సాధించారు ఉస్మానియా విశ్వవిద్యాలయం పరీక్షా విభాగం అధికారిక పత్రికా ప్రకటన ద్వారా వెల్లడించింది. శివలింగం “ఏ స్టడీ ఆన్ సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్స్ ఆన్ ఇన్వెస్టర్ ఫైనాన్సియల్ డెసిషన్ మేకింగ్” అనే అంశంపై పరిశోధన నిర్వహించి, తన సిద్ధాంత వ్యాసాన్ని విశ్వవిద్యాలయానికి సమర్పించారు. ఈ పరిశోధనను వాణిజ్య విభాగాధిపతి ప్రొఫెసర్ ఎం. గంగాధర్ మార్గదర్శకత్వంలో విజయవంతంగా పూర్తి చేశారు. సామాజిక మాధ్యమాలు పెట్టుబడిదారుల ఆర్థిక నిర్ణయాలపై చూపుతున్న ప్రభావాన్ని శాస్త్రీయంగా విశ్లేషిస్తూ ఈ అధ్యయనం రూపొందించబడింది. కాకతీయ విశ్వవిద్యాలయం నుండి ఎం.కాం పట్టాను ప్రతిభతో పూర్తిచేసి గోల్డ్ మెడల్ అందుకున్నారు. అనంతరం యూజీసీ నెట్–జేఆర్ఎఫ్ (ఖ+జ చీజు జీ=ఖీ) మరియు తెలంగాణ రాష్ట్ర సెట్ (ఎ+ వాజు)అర్హతలను సాధించారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా యూజీసీ నెట్–జేఆర్ఎఫ్, సెట్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు “అచీవర్స్ అడ్డా 24/7 అనే తన స్వంత సామాజిక మాధ్యమ వేదిక ద్వారా బోధన అందిస్తూ మార్గనిర్దేశనం చేస్తున్నారు. ఈ సందర్భంగా తన పరిశోధనకు మార్గదర్శకత్వం వహించిన ప్రొఫెసర్ ఎం. గంగాధర్ గారికి, వాణిజ్య విభాగంలోని అధ్యాపకులకు, కుటుంబ సభ్యులకు మరియు స్నేహితులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఆయన ఈ శాస్త్రీయ విజయానికి బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలియజేశారు.

## మార్చి 1న కరీంనగర్ ఎస్సీ స్టడీ సర్కిల్ ప్రవేశ పరీక్ష

పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి 27 అక్షరం న్యూస్;



రాష్ట్ర ప్రభుత్వం మరియు ఎస్సీ అభివ ద్ధి శాఖ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల కోసం నిర్వహించే ఐదు నెలల ఉచిత ఫౌండేషన్ కోర్సు ప్రవేశ పరీక్షను మార్చి 1వ తేదీ (ఆదివారం) నిర్వహించనున్నట్లు ఎస్సీ అభివ ద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఏం. నాగైలేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని వివేకానంద డిగ్రీ కళాశాలలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ పరీక్ష జరుగుతుందని పేర్కొన్నారు. కరీంనగర్ మరియు పెద్దపల్లి జిల్లాల నుండి దరఖాస్తు చేసుకున్న 532 మంది అభ్యర్థులు వెబ్‌సైట్ ద్వారా తమ హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసే సమయంలో అడిగిన నాలుగు వివరాలలో ఏవైనా రెండింటిని మాత్రమే నమోదు చేయాలని, అన్ని వివరాలు నింపితే హాల్‌టికెట్ డౌన్‌లోడ్ కాదని స్పష్టం చేశారు. అభ్యర్థులు పరీక్షకు అరగంట ముందే కేంద్రానికి చేరుకోవాలని, ఇతర వివరాల కోసం ఎస్సీ స్టడీ సర్కిల్ గౌరవ సంచాలకులు బండ శ్రీనివాస్ (9885218053)ను సంప్రదించాలని కోరారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలి

- **గ్రంధాలయ చైర్మన్ రాంబాబు**



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), ఫిబ్రవరి 27: మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి సాధించి అందరికి ఆదర్శంగా నిలవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారజోడు రాంబాబు అన్నారు. మండలంలోని కంచనపల్లి గ్రామంలో మహిళ సంఘం సభ్యురాలు గొంగళ్ల జమున ఏర్పాటు చేసిన వనీత టీ స్టాల్ను మారజోడు రాంబాబ తో పాటు కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యకుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించడానికి సిఎం రేవంత్ రెడ్డి అనేక పథకాలను ప్రవేశపెడుతూ మహిళలకు పెద్ద పీట వేస్తున్నారని. ప్రభుత్వం కల్పించిన అవకాశాలను మహిళలు అందిపుచ్చుకొని అన్ని రంగాలలో దూసుకపోవాలని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గొంగళ్ల అబ్రహాం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పర్శ సిద్దేశ్,కోళ్ల రవి, మల్లేశం, రంగోజు ఈశ్వరయ్య. ఐకెపి ఎపిఎం ఎల్లస్వామి, నారగోని కుమార్, ఏలియా తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఆర్ డి ఓ పార్థసింహారెడ్డి కి ఘన సన్మానం



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 27/అక్షరంన్యూస్:

ఎల్లారెడ్డి ఆర్ డి ఓ గా విధు లు నిర్వహించి ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా బదిలీపై వెళ్తున్న ఆర్డిఓ పార్థసిం హారెడ్డికి శుక్రవారంఘనంగావీడ్కోలు సమా వేశాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ సబ్ కలెక్టర్ డి.ఎస్.పి శ్రీ నివాసరావు డి ఈ ఓ అనిల్ కుమార్ తహ సిల్దార్ ప్రేమ్ కుమార్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత వెంకట్రామిరెడ్డి తదితరులు హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ ఎల్లారెడ్డి డివిజన్ లో వర్షాకాలం లో కురిసిన భారీవర్షాలకు దెబ్బతిన్న రోడ్లు చెరువుల మరమ్మతులు చేయించడంలో ఆర్డిఓ ఎంతో చొరవ చూపించారని అన్నా రు ఇటీవల జరిగిన పంచాయతీ మున్సిప ల్ ఎన్నికలను సైతం ఎంతో సమర్థవంతం గా పూర్తి చేశారని అభినందించారు ఈ కా ర్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధి కారులు రాజకీయ నాయకులు ఆర్డీవోను శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తాహీరా బేగం వి విధ మండలాల తాసిల్దార్ లు సర్కిల్ ఇ న్స్పెక్టర్ రాజిరెడ్డి సబ్ ఇన్స్పెక్టర్ మహేష్ రె వెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## మోడల్ స్కూల్ ను సందర్శించిన ఎంపీడీవో



కాల్వ శ్రీరాంపూర్/ ఫిబ్రవరి 27/ అక్షరం న్యూస్:

మండలంలోని మల్యాల గ్రామ పరిధిలో ఉన్నటువంటి తెలంగాణ మోడల్ స్కూల్ ను శుక్రవారం మండల అభివృద్ధి అధికారి కలికోట రామ్మోహన్ చారి సందర్శించారు. పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం మరియు హాస్టల్ సౌకర్యాలను సమగ్రంగా పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత, పరిశుభ్రత, వసతి గదులు, త్రాగునీరు, శౌచాలయాల నిర్వహణ వంటి అంశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం మరియు హాస్టల్ నిర్వహణ చాలా మంచి స్థాయిలో ఉందన్నారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని. ప్రిన్సిపాల్ నాయకత్వంలో పాఠశాల ఉత్తమంగా నిర్వహించబడుతుందని అభినందించారు. ప్రిన్సిపాల్ అనుముల పోచయ్య సమర్థవంతమైన పరిపాలన, సిబ్బంది సమన్వయం వల్ల పాఠశాల అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని తెలిపారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నందుకు పాఠశాల సిబ్బందిని కూడా అభినందించారు.

## మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్యకు అల్లం వినోద్ రెడ్డి శుభాకాంక్షలు

పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 27 అక్షరం న్యూస్



పెద్దపల్లి మున్సిపాలిటీ చైర్మన్ గా ఎన్నికైన నూగిళ్ల మల్లన్న ను శుక్రవారం విజ్జన్న యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు అల్లం వినోద్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే విజయ రమణరావు నాయకత్వంలో ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని మెజారిటీ సాధించింది. పెద్దపల్లి పంచాయతీ వార్డు సభ్యునిగా మున్సిపాలిటీ కౌన్సిలర్ గా. వైస్ చైర్మన్ గా పదవులను పొందిన నూగిల్ల మల్లయ్యకు ఇప్పుడు మున్సిపల్ చైర్మన్ గా ఎన్నిక కావడం సంతోషకరం. ఎమ్మెల్యే విజ్జన్న నాయకత్వంలో పెద్దపెల్లి పట్టణాన్ని నూగిళ్ల మల్లన్న మున్సిపల్ చైర్మన్ గా మరింత అభివృద్ధి చేస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు

## రామగుండం నియోజకవర్గం స్వచ్ఛంద సంఘాల ఐక్యవేదిక కమిటీ ఏర్పాటు (2026--27)

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం నియోజకవర్గంలోని స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మరియు సభ్యులు ఈరోజు సమావేశమై 2026--27 ఆర్థిక సంవత్సరానికి గాను ఐక్యవేదిక కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో అధ్యక్షుడిగా అయిత శివకుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ వివరాలు ఇలా ఉన్నాయి:అధ్యక్షుడు: అయిత శివకుమార్గౌరవ అధ్యక్షులు: మంచికట్ల దయాకర్ముఖ్య సలహాదారులు: పల్లెర్ల రమేష్వర్కింగ్ అధ్యక్షులు: మద్దెల దినేష్ఉపాధ్యక్షులు: గోలివాడ చంద్రకళ, ఇందారపు సునీత, జక్కని శ్రీలతప్రధాన కార్యదర్శి: దుర్గం నగేష్ రావుకోశాధికారి: పైడి సాయికుమార్సంయుక్త కార్యదర్శులు: కత్తెరమల్ల రాజలింగం, కంది సుజాత, మందల రమాదేవిప్రచార కార్యదర్శులు: బిల్లా శ్రీదేవి, గాదం సరిత లక్ష్మి, కంకటి రవి గౌడ్సోషల్ మీడియా ఇన్‌చార్జ్: చీమల నందన్గౌరవ సభ్యులు: కొండ రమాదేవి, కంపెల సుశీల, ఇమ్మిడి శారద, గుర్రం మమత, సిహెచ్ భాగ్యలక్ష్మి, లంక సురేష్రాబోయే కాలంలో స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో సేవా కార్యక్రమాలను విస్తరించి, సమాజ సేవలో ఐక్యవేదిక కీలక పాత్ర పోషిస్తుందని సమావేశంలో సభ్యులు పేర్కొన్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు అధ్యక్షుడు అయిత శివకుమార్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని గొప్ప బాధ్యతగా భావిస్తున్నట్లు చెప్పారు. అలాగే పారికిపండ్ల నరహరి పట్ల కూడా కృతజ్ఞతలు తెలియజేశారు.

## గబ్బెటలో శ్రీమాత గుడికి భూమి పూజ



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), ఫిబ్రవరి 27:

మండలంలోని గబ్బెట గ్రామం ఎస్సీ కాలనీలో నిర్మించే శ్రీమాతా గుడికి సర్పంచ్ కూటికంటి ఉపేంద్ర అనిల్ స్వామి శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. భూమి పూజ కార్యక్రమానికి హాజరైన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారజోడు రాంబాబుతో పాటు కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో గ్రామాభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయడానికి కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవి, లోనే శ్రావణ్ కుమార్, ఉప సర్పంచ్ వెంకటస్వామి, మాజీ ఎంపీటీసీ పర్వతాలు, వడ్లకొండ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జకాత్ పేద వాడి హక్కు

- **రాష్ట్ర మైనార్టీ నాయకులు డా.నయీమ్ ఖురేషి.**



ఖమ్మం జిల్లా / కూసుమంచి / ఫిబ్రవరి 27 / అక్షరం న్యూస్ – ;

కూసుమంచి మజ్జిదే నూర్ లో డా.షైక్ ఖలీల్, డా. షైక్ ఖాదర్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి పాల్గొని మాట్లాడుతూ జాకాత్ పేదవాడి హక్కని ప్రతి స్తొమత కల్గిన ముస్లిం సోదరులు తన సంపాదనలో రెండున్నర శాతం జకాత్ రూపంలో పేదవాడికి చెల్లించాలని తద్వారా అల్లా కృప దయా కారణాలు పొందవచ్చునని నయీమ్ ఖురేషి పవిత్ర రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఈ కార్యక్రమంలో షైక్ ఆంజాద్, ఎండీ హాఫిజ్ భాయ్, షైక్ రోహన్ డా. ఎండీ వసీమ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుల శిక్షణ శిబిరంలో ప్రసంగిస్తున్న వరంగల్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ అయూబ్



వికారాబాద్ / వికారాబాద్ టౌన్ / ఫిబ్రవరి 27 / అక్షరం న్యూస్ – :

వికారాబాద్ లో ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న తెలంగాణ మరియు ఆంధ్ర ప్రదేశ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల శిక్షణ శిబిరంలో కాంగ్రెస్ పార్టీ నిర్మాణం, పార్టీ యొక్క సిద్ధాంతం, దళితులు, గిరిజనులు, మైనార్టీ అల్పసంఖ్యాకుల వర్గాలు గురించి చర్చిస్తూ కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం పై తీసుకోవాల్సిన నిర్ణయాలపై మైనార్టీ వర్గాలను అల్పసంఖ్యాకులను వారి యొక్క హక్కుల కై ప్రసంగిస్తున్న వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ అయూబ్. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఇన్చార్జి మీనాక్షి నటరాజ్, సచిన్ సావంత్, ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్ అమ్మాయి పేరు వర్మ, క్యాంపు ఇన్చార్జ్ సచిన్ రావు, ఏఐసిసి జిల్లా అధ్యక్షులు కోఆర్డినేటర్ చల్లా వంశీ చందర్ రెడ్డి, మరియు పరిగి రామ్మోహన్ రెడ్డి ట్రైనింగ్ క్యాంపులో పాల్గొనడం జరిగినది.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన



కరీంనగర్/ చిగురుమామిడి /ఫిబ్రవరి 28 అక్షరం న్యూస్

చిగురుమామిడి మండలం లోని ఇందుర్తి గ్రామంలో శుక్రవారం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ కరీంనగర్ నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం గ్రామ సర్పంచ్ చింత పూల నరేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరంలో ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ కరీంనగర్ ఎండి. జనరల్ మెడిసిన్, సర్జన్, ఆర్థోపెడిక్, గైనిక్, ఈ ఎన్ టి, డెర్మటాలజిస్ట్, మరియు పీడియాట్రిక్ విభాగాలకు చెందిన వైద్యులు హెల్త్ చెకప్ చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ ఉచిత వైద్య శిబిరానికి 316 మంది గ్రామ ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నరేందర్ మాట్లాడుతూ... మంత్రి పొన్నం ప్రభాకర్ , జిల్లా కలెక్టర్ పమేల సత్పతి ఆదేశానుసారం గ్రామ ప్రజలు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. గ్రామీణ ప్రజలు పట్టణాలకు వెళ్లకుండా ప్రభుత్వ వైద్యులు గ్రామానికి వచ్చి వైద్య సేవలు అందించినందుకు, వారికి ,మరియు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్.రాజగోపాల్ కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ సందీప్ రెడ్డి, డాక్టర్ సంతోష్ కుమార్, హెచ్ వి హేమలత, ఎస్ ఎన్ దీపిక, ఏఎన్ఎం కవిత, మాలతి, ఆశా కార్యకర్తలు శ్రీలత, లక్ష్మి, కమల, నాగరాణి, ఉప సర్పంచ్ అనిల్, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ నగరంపై కనక వర్షం

- **మున్సిపల్ ఎన్నికల్లో మొత్తం అభ్యర్థుల ఖర్చు అందజా 150కోట్లు !**

(వ్యాసకర్త ఎడ్ల అశోక్ )

కరీంనగర్ ఫిబ్రవరి 27 ( అక్షరం న్యూస్ )

కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్ల పై కాసుల వర్షం కురిసిందా అంటే, కాదు.. కాదు ఏకంగా కనకవర్షమే కురిసింది అంటున్నారు రాజకీయ పండితులు. మునుపెన్నడు లేని, కనివిని ఎరుగని రీతిలో ఈ ఎన్నికలు ముగిసాయి.ఈ నెల 11 వ తేదిన పోలింగ్, 13 వ తేదీ నాడు ఫలితాలు, 16వ తేదీ నాడు మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికతో కొత్త పాలకవర్గం కొలువు దీరిన విషయం విదితమే, ఇక ఇప్పుడు నగరంలో పాన్ షాప్ ల వద్ద, ఛాయ్ కొట్టుల వద్ద, వాకింగ్ ట్రాక్ ల వద్ద, ఏ మూల నిలబడ్డ, ఏ నోట విన్న ఈ ఎన్నికల్లో పోటీ పడ్డ అభ్యర్థులు ఓట్ల వేట లో చేసిన ఖర్చుల లెక్కలు తెలుసుకొని కనుగుడ్లు తేలేస్తున్నారు. ఈ దఫా 66 డివిజన్ లలో ప్రధానంగా పోటీ బిజెపి, కాంగ్రెస్, బి.ఆర్.ఎస్ మద్యే జరుగగా 9 చోట్ల స్వతంత్రులు సైతం సత్తా చాటినారు. గ్రామ పంచాయతీ ఎన్నికల వేడి చల్లారకముందే ఈ ఎన్నికలు అకస్మాత్తుగా రావడంతో, గ్రామపంచాయతీ ఎన్నికల ప్రభావం ఈ ఎన్నికల్లో కొట్టొచ్చినట్టు కనపడింది. సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు ఒక్కొక్కరు ఓటుకు రెండు వేల నుండి మూడు వేల రూపాయలు పంచినట్టు బహిర్గతం అవ్వడంతో, కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లు ఏ పార్టీ నాయకున్ని ఊరికే వదలలేదు. అందిన కాడికి దండుకోవడం మీ నాయకుల వంతు కాదు మాకు తెలుసు అంటూ, ఒక్కొక్క అభ్యర్థికి చుక్కలు



చూపించారు.

అభ్యర్థులకు వాతలు పెట్టారు. ఈ ఎన్నికల్లో ఒక్కొక్క ఓటుకు 5 వేల నుండి 10 వేలు ఖర్చు చేసినట్టు కొందరు అభ్యర్థులు బాహటంగానే చెప్పుకొస్తున్నారు.

ఓటు అమ్ముకోవద్దు అంటూ ప్రభుత్వం చేసిన ప్రచారం ఎక్కడ ప్రభావం చూపలేదు. గెలిచిన తర్వాత లీడర్లు అంతకు అంత సంపాదిస్తారు, అనే నాణుడి ప్రజల్లో బలంగా నాటుకుపోవడం తో, ఓటరన్న ఎక్కడ మొహమాట పడలేదు. పాత ఒక రోత..కొత్త ఒక వింత అనే నిర్వచనాన్ని అన్వయిస్తూ ఓటర్లు అందరి దగ్గర ఎవరి పాట వారికి వినిపించి, చివరికి వడబోసినట్టు ఈసారి కొత్త ముఖాలకే ఓటు వేశారు. ఒక్కొక్క డివిజన్లో ప్రధాన పోటీ అభ్యర్థులకు కనీసం 50 లక్షల నుంచి కోటి రూపాయలు, 2 కోట్ల వరకు ఖర్చు అయ్యింది. టవర్ సర్కిల్ ప్రాంతంలోనే కాదు, శివారు వాడలు, కార్పొరేషన్ లో విలీనమైన గ్రామాలకు ఖర్చు ఐదు కోట్లు దాటింది అంటే నమ్మాల్సిందే. అంటే మొత్తంగా చూస్తే ఈ ఎన్నికల ఖర్చు మొత్తంగా 150 కోట్ల నుండి 200 కోట్లు దాటి ఉంటుందని లెక్కలు వేస్తున్నారు.

కోసమెరుపు...

ఇక కరీంనగర్ లో మళ్ళీ పోటీ చేయాలంటే కార్పొరేటర్ అభ్యర్థి కనీసం 2 కోట్లు ఉంటేనే రంగం లోకి దిగాలి సుమా! నేను గెలిచినంక చాలా ప్రజా సేవ చేస్తా, అభివృద్ధి చేస్తా అంటే ఓట్లు పడే కాలం ఎప్పుడో పోయింది, ఈ దఫా ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల హంగు, ఆర్భాటం చూసి, వారు కట్టుకున్న పెద్ద పెద్ద మేడలు చూసి చాలా మంది ఓటర్లు తమ ప్రతాపం కాదు విశ్వరూపం చూపించి మట్టికరిపించారు.డబ్బు విచ్చల విడిగా ఖర్చు పెడితేనే, ఎన్నికల ముందు డబ్బులు పంచితేనే పోటీలో నిజంగా బరిలో వున్నట్టు ఓటర్లు భావిస్తున్నారు. బాగా డబ్బులన్న కొందరు, పెద్ద పెద్ద బిల్డింగ్ లలో వున్నవారు, అపార్ట్ మెంట్ లలో వున్న కొందరు కూడా ఎన్నికల్లో నిల్చున్న అభ్యర్థుల నుంచి డబ్బులు ఆశిస్తున్నారంటే ప్రజాస్వామ్యం ఎటు పోతుందో అర్థం కావట్లేదు!

అందుకే ఓటరన్న నీకు జేజేలు..

## ఎంత ధైర్యం పేరుతో పిలుస్తావా.. ?



సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా). ఫిబ్రవరి 27,అక్షరం న్యూస్.

సుల్తానాబాద్ లోనీ ఓ ప్రభుత్వ కార్యాలయంలో ఓ వ్యక్తి ప్రముఖ ప్రభుత్వ కార్యాలయ అధికారీను వేరుతో పిలవడంపై ఆ అధికారి ఫైర్ అయ్యారు. మీకు ఎంత ధైర్యం. నన్ను పేరు తో పిలుస్తావా ? నేను ఈ'హోదాలో ఉన్నాను.అంటూ తన కుర్చీ తన హోదాను గుర్తు చేశారు. ఏమీ తెలియని ఆ సామాన్యుడు అయ్యో సార్ మిమ్మల్ని నేను ఏమని పిలవాలి అని అడగగా నన్ను దొరా అని పిలువు బదులిచ్చాడు.ఆధునిక యుగంలో ఓ కుర్ర అధికారి లో ఇంత కుల అహంకారం నిండి ఉండడాన్ని అవతలి వ్యక్తి జీర్ణించుకోలేక ఓ ప్రముఖ పాత్రికేయుడితో తన బాధను చెప్పుకున్నాడు.వాస్తవమేంటంటే కుల వ్యవస్థ ఇంకా తమ అధిపత్యాన్ని అమాయకులపై రుద్దుతూనే ఉంది అందుకు ఇదే నిదర్శనం... త్వరలోనే ఆ అధికారి వివరాలు పేరుతో సహా బయటకు రాబోతున్నాయి..

## గాందీనగర్ అంగన్వాడీ కేంద్రం లో శుక్రవారం సభ



చొప్పదండి/ కరీంనగర్,ఫిబ్రవరి 27( అక్షరం న్యూస్ )

చొప్పదండి పట్టణం లోని గాంధీ నగర్ లోని అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం సభను నిర్వహించారు. ఈయొక్క శుక్రవారం సభ లో పిల్లలు తీసుకోవాల్సిన ఆరోగ్యం గూర్చి, తీసుకోవాల్సిన పోషకాహార పదార్తముల గూర్చి తల్లులకి వివరించారు. పిల్లలు ఆరోగ్యంగా ఉండేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, పిల్లలు తగిన ఎత్తు, బరువు వుండేందుకు తీసుకోవాల్సిన పోషకాల గూర్చి తల్లులకు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్ వైజర్స్ సొంతోషిణి,మస్రత్, గాందీనగర్ అంగన్వాడీ కేంద్రం టీచర్ దేవమణి, అంగన్వాడీ పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలు ప్రశాంతం




కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 28/అక్షరంన్యూస్:ఎల్లారెడ్డి ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాలలో శుక్రవారం ఇంటర్ మొదటి సంవత్సరఇంగ్లీష్ పరీక్షలు ప్రశాం తంగా జరిగాయి జూనియర్ కళాశాలలో 233మంది విద్యార్థులకు గాను230 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు ముగ్గు రు విద్యార్థులు గైర్హాజరయ్యారు ఆదర్శ పా ఠశాలలో 218 మంది పరీక్షకు హాజరయ్యా రు 12 మంది పరీక్షకు హాజరు కాలేదని ప్రి న్సిపల్ గాంధీ చీఫ్ సూపరిటెండెంట్ డిపా ర్టెంటల్ ఆఫీసర్ పద్మ లు తెలిపారు ఆద ర్శ పాఠశాల పరీక్ష సెంటర్ ను ఆర్ డిఓ పా ర్థసింహారెడ్డి తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేసారు

## వివాహిత మృతిపై కేసునమోదు

- **ఎస్ ఐ: బి. మహేష్**



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ ఫిబ్రవరి 27/ అక్షరంన్యూస్:

ఎల్లారెడ్డి మండల కేంద్రంలో ని కళ్యాణి గ్రామంలో ఓవివాహిత అనుమా నాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటుచేసు కుంది ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేష్ తెలిపిన వివరాల ప్రకారం ఎ ల్లారెడ్డి మం డలం కళ్యాణి గ్రామానికి చెంది న లావణ్య (26) తన అత్తమామలకు ఆరో గ్యం సరిగా లేనందున ఎల్లారెడ్డి ఆసుపత్రికి వెళ్లారు వారిని తీసుకురావడానికి లావణ్య భర్త వెళ్లాడు ఇంట్లో ఎవరు లేకపోవడంతో ఇంట్లో ఉన్న ఫ్యాన్ కు లావణ్యఉరి వేసుకొ నిఆత్మహత్యకు పాల్పడింది గమనించినభ ర్త గ్రామస్తుల సహాయంతో ఆమెను వెంటనే ఎల్లారెడ్డి ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు ఈ విషయాన్ని బంధువులకు ఫోన్ ద్వారా తెలియజేయగాబంధువులద్వారా విష యాన్ని తెలుసుకున్న మృతురాలి తల్లి అ క్కడికిచేరుకునేసరికి లావణ్యమృతదేహం ఆసుపత్రిలోని మార్చురీలో ఉంది తన కూ తురి ఆరోగ్యం బాగాలేదని పుట్టింటికి వెళ్తా నంటే భర్త పంపలేదనిఆమెమృతిపై అను మానం ఉందని తల్లి పోలీస్ స్టేషన్ లో ఫి ర్యాదు చేసింది తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసిదర్యాప్తుచేపట్టినట్లుమృతురా లికి ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నట్లు ఎస్సై మహేష్ తెలిపారు.

# కొత్తగూడెం కార్పొరేషన్‌కు 'పాల్వంచ' పేరు చేర్చాలి

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాసిన ఎమ్మెల్యే కూనంనేని.
- పాల్వంచ పాత వైభవం, ప్రజా ఆకాంక్షల మేరకే ఈ డిమాండ్.
- 'కొత్తగూడెం - పాల్వంచ మున్సిపల్ కార్పొరేషన్'గా నామకరణం చేయాలి.
- అసెంబ్లీలో తీర్మానం చేసి పేరు మార్చాలని సీఎంకు విన్నపం.
- కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు.



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఫిబ్రవరి 27 / అక్షరం న్యూస్ - :

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పేరును 'కొత్తగూడెం - పాల్వంచ మున్సిపల్ కార్పొరేషన్'గా మార్చాలని కోరుతూ కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. ఇటీవల కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలతో పాటు సుజాతనగర్ మండలంలోని ఏడు పంచాయతీలను విలీనం చేసి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అయితే, ఈ నూతన కార్పొరేషన్‌కు కేవలం కొత్తగూడెం పేరు మాత్రమే ఉందని, పాల్వంచ పేరు చేర్చాలని అక్కడి ప్రజలు కోరుకుంటున్నారని వారి మనోభావాలను గౌరవిస్తూ పేరు మార్చాలని ఎమ్మెల్యే కోరారు. పాల్వంచకు ఘనమైన చరిత్ర ఉందని గతంలో ఇది ఒక సంస్థానంగా, ప్రత్యేక అసెంబ్లీ నియోజకవర్గంగా విరాజిల్లిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అటువంటి చారిత్రక ప్రాధాన్యత కలిగిన పాల్వంచ పేరును కార్పొరేషన్‌లో చేర్చడం ద్వారా ఆ ప్రాంత గౌరవాన్ని, ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడినట్లవుతుందని కూనంనేని పేర్కొన్నారు. కార్పొరేషన్ పేరు మార్పు విషయంలో పాల్వంచ ప్రజల కోరిక అత్యంత సమంజసమని, ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తక్షణమే అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. త్వరితగతిన 'కొత్తగూడెం-పాల్వంచ మున్సిపల్ కార్పొరేషన్'గా అధికారిక ప్రకటన వెలువడేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరుతూ పంపిన లేఖలో ఆయన వివరించారు.

## లో కార్బ్ డైట్‌ను పాటించడం ఆరోగ్యకరమేనా..? వైద్యులు ఏమంటున్నారు..?



రాశీష ఝుఠీఎ ఐఅవ్ । ప్రస్తుత కాలంలో ఆరోగ్యం మీద స్పృహ రావడంతో చాలా మంది కార్బొహైడ్రేట్లను తీసుకోవడం తగ్గించారని చెప్పవచ్చు. తక్కువ కార్బ్ లేదా నో కార్బ్ డైట్ లను పాటిస్తున్నారు. ముఖ్యంగా బరువు తగ్గాలనుకునే వారు, వ్యాయామాలు చేసే వారు ఇటువంటి డైట్ పద్ధతులను ఎక్కువగా అనుసరిస్తున్నారు. తక్కువ కార్బొహైడ్రేట్ లను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు కూడా అదుపులో ఉంటాయి. కార్బొహైడ్రేట్ లను తక్కువగా తీసుకోవడం వల్ల ఫలితాలు ఉన్నప్పటికీ దీనిని సరైన పద్ధతిలో సమతుల్యంగా పాటించకపోతే ప్రమాదాలు వచ్చే అవకాశం కూడా ఉంటుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇక తక్కువ కార్బ్ ఆహారం తీసుకోవడం వల్ల గుండెకు మేలు కలుగుతుందా.. లేదా.. అలాగే తక్కువ కార్బ్ డైట్ ను పాటించడం వల్ల కలిగే లాభాలు, నష్టాల గురించి వైద్యులు ఏమంటున్నారో.. ఇప్పుడు తెలుసుకుందాం.

### గుండె సమస్యలు వచ్చే అవకాశం..

మొక్కల ఆధారిత ఆహారాలు, తృణ ధాన్యాలు, అసంతృప్త కొవ్వులు ఎక్కువగా ఉండే ఆహారాలు, తక్కువ కార్బ్ లను తీసుకోవడం వల్ల గుండె జబ్బుల ప్రమాదం తగ్గుతుందని వైద్యులు పరిశోధనల ద్వారా వెల్లడించారు. గుండె ధమనుల్లో ప్లేక్ కొవ్వు నిల్వలు పేరుకుపోయి గుండె కండరాలకు ఆక్సిజన్ అధికంగా ఉన్న రక్తాన్ని సరఫరా చేయకుండా ఆపేయడం వల్ల కరోనరీ హార్ట్ డిసీజ్ వస్తుంది. గుండెకు ఆకస్మాత్తుగా రక్తప్రసరణ ఆగిపోవడం వల్ల ఛాతి నొప్పి, గుండెపోటు వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. శుద్ధి చేసిన కార్బొహైడ్రేట్స్, జంతుఆధారిత కొవ్వులు, ప్రోటీన్లు అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవడం వల్ల గుండె జబ్బులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కనుక ఆహారంలో తక్కువ కార్బొహైడ్రేట్లను తీసుకునే ప్రయత్నం చేయాలి. తక్కువ కార్బ్ లేదా నో కార్బ్ డైట్స్ గుండె ఆరోగ్యానికి మేలు చేసేవే అయినప్పటికీ భారతీయ భోజనం అధిక కార్బొహైడ్రేట్స్ కు ప్రసిద్ధి చెందింది. అన్నం, చపాతీ వంటివి లేకుండా భోజనం ఉండనే ఉండదు.

### బలహీనంగా ఉన్నట్లు అనిపిస్తుంది..

బరువు తగ్గాలనుకునే వారు చేసే తక్కువ కార్బ్ లేదా నో కార్బ్ డైట్స్ స్థిరంగా ఉండవని చెప్పవచ్చు. కార్బొహైడ్రేట్స్ తీసుకోవడం తగ్గించడం వల్ల భోజనం బోరింగ్ గా ఉండడంతో పాటు ఈ డైట్స్ ను దీర్ఘకాలం పాటు పాటించడం చాలా కష్టతరంగా ఉంటుందని చెప్పవచ్చు. ఇది అలసట, తలనొప్పి, మానసిక స్థితిలో మార్పులు రావడం, జీర్ణ సమస్యలను కలిగిస్తుందని వైద్యులు చెబుతున్నారు. కార్బొహైడ్రేట్స్ ను తీసుకోవడం తగ్గించడం వల్ల వ్యాయామం లేదా రోజువారి కార్యకలాపాల సమయంలో కూడా బలహీనంగా ఉన్నట్టు అనిపిస్తుంది. ఈ డైట్స్ ను పాటించడం వల్ల బరువు తగ్గినప్పటికీ వీటిని దీర్ఘకాలం పాటు పాటించడం చాలా కష్టమని చెప్పవచ్చు. ఆరోగ్యకరమైన కార్బొహైడ్రేట్స్ ను తక్కువ మొత్తంలో తీసుకుంటూ, ప్రోటీన్, కొవ్వులు ఉండే సమతుల్య ఆహారాన్ని తీసుకోవడం వల్ల శక్తి లభించడంతో పాటు మొత్తం ఆరోగ్యానికి కూడా మేలు కలుగుతుందని వైద్యులు చెబుతున్నారు.

### లాభాలు ఉన్నప్పటికీ..

ఇక తక్కువ కార్బ్ లేదా నో కార్బ్ డైట్స్ చేయడం వల్ల సులభంగా బరువు తగ్గవచ్చు. శరీరం చక్కెరకు బదులు కొవ్వును కరిగిస్తుంది. దీంతో సులభంగా బరువు తగ్గవచ్చు. రక్తంలో చక్కెర స్థాయిలు కూడా అదుపులో ఉంటాయి. అయితే ఈ డైట్స్ ను పాటించడం వల్ల జీర్ణ సమస్యలు, మలబద్ధకం, అలసట, తలనొప్పి, తలతిరగడం వంటి సమస్యలు కూడా తలెత్తుతాయి. దీర్ఘకాలం పాటు ఈ డైట్స్ ను పాటించడం వల్ల పోషక లోపం వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఎముకలు బలహీనంగా మారడంతో పాటు గుండె జబ్బులు వచ్చే అవకాశం కూడా ఉంది. తక్కువ కార్బ్ లేదా నో కార్బ్ డైట్స్ మంచివే అయినప్పటికీ వీటిని దీర్ఘకాలం పాటు పాటించడం కష్టం కనుక ఆరోగ్యకరమైన కార్బొహైడ్రేట్స్ తో కూడిన సమతుల్య ఆహారాన్ని తీసుకోవడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.

## డార్క్ చాక్లెట్ నిజంగానే ఆరోగ్యానికి మేలు చేస్తుందా..? అధ్యయనాలు ఏం చెబుతున్నాయి..?



డార్క్ చాక్లెట్ చాలా రుచిగా ఉంటుంది. దీనిని తినడానికి చాలా మంది ఇష్టపడతారు. రుచిని మాత్రమే కాకుండా డార్క్ చాక్లెట్ అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తుంది. అయితే గుండెను, కాలేయాన్ని రక్షించడంలో కూడా డార్క్ చాక్లెట్ ముఖ్య పాత్ర పోషిస్తుందని మీకు తెలుసా. డార్క్ చాక్లెట్‌లో యాంటీ ఆక్సిడెంట్ సమ్మేళనాలు సమృద్ధిగా ఉంటాయి. ఈ మొక్క ఉత్పన్న అణువులు ఆక్సీకరణ ఒత్తిడిని, వాపును తగ్గించడంలో సహాయపడతాయి. అంతేకాకుండా నైట్రిక్ ఆక్సైడ్ ఉత్పత్తిని కూడా మెరుగుపరిచే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. నైట్రిక్ ఆక్సైడ్ ఉత్పత్తి పెరగడం వల్ల రక్తనాళాలు బలంగా తయారవ్వడంతో పాటు ధమనుల గోడలు సడలి రక్తప్రసరణ మెరుగుపడుతుంది. ఈ జీవరసాయన చర్యల వల్ల గుండె సంబంధిత వ్యాధులు, కొవ్వు పేరుకుపోయే కాలేయ వ్యాధుల ప్రమాద కారకాలపై ప్రభావం చూపవచ్చని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.

### గుండె జబ్బులు రాకుండా..

అయితే రక్తపోటు, చెడు కొలెస్ట్రాల్, మంచి కొలెస్ట్రాల్, రక్తనాళాల స్పందన వంటి వాటిల్లో మెరుగుదల కనిపించనప్పటికీ ఇవి ప్రధానంగా చిన్న స్థాయి నియంత్రిత అధ్యయనాలపై ఆధారపడి ఉన్నాయని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. డార్క్ చాక్లెట్ లో ఉండే ఫ్లేవనాల్స్ నైట్రిక్ ఆక్సైడ్ విడుదలను ప్రేరేపించి రక్తనాళాలను సడలింపజేస్తాయి. దీని ద్వారా రక్తపోటు తగ్గుతుంది. అలాగే డార్క్ చాక్లెట్ ను తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గి మంచి కొలెస్ట్రాల్ పెరిగినట్టు కొన్ని పరిశోధనలు తెలియజేస్తున్నాయి. కోకోలో ఉండే ప్రతి ఆక్సీకరణ పదార్థాలు రక్తనాళాల గోడలను, కొవ్వు అణువులను ఆక్సీకరణ నష్టానికి గురికాకుండా రక్షిస్తాయి. దీంతో గుండె జబ్బులు వచ్చే అవకాశం తక్కువగా ఉంటుంది. గుండెకు అనుకూలమైన వాతావరణం ఏర్పడుతుంది. గుండెపోటు, పక్షవాతం వచ్చే ప్రమాదాలు తగ్గుతాయి.

### లివర్ కు మేలు చేస్తాయి..

అలాగే డార్క్ చాక్లెట్ లో ఉండే ప్రతిఆక్సీకరణ పదార్థాలు కాలేయ ఆరోగ్యానికి మేలు చేస్తాయని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. డార్క్ చాక్లెట్ ను తీసుకోవడం వల్ల ఆక్సీకరణ ఒత్తిడి సూచికలు, కాలేయ ఎంజైమ్ స్థాయిలు తగ్గుతాయని వైద్యులు చెబుతున్నారు. కొవ్వు పేరుకుపోయే కాలేయ వ్యాధుల్లో కాలేయ కణాలను రక్షించడంలో కూడా ఈ చాక్లెట్ సహాయపడుతుంది. అయినప్పటికీ దీర్ఘకాలిక కాలేయ వ్యాధుల చికిత్సలో భాగంగా ఈ డార్క్ చాక్లెట్ ను వినియోగించవచ్చా లేదా అనే అంశాలపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.

డార్క్ చాక్లెట్ గుండె , కాలేయ ఆరోగ్యానికి మేలు చేసేదే అయినప్పటికీ దీనిని మితంగానే తీసుకోవాలి. అన్ని రకాల చాక్లెట్లు ఒకేలా ఉండవు. అధిక కోకో శాతం ఉన్న చాక్లెట్ లలో ఫ్లేవనాల్స్ ఎక్కువగా, చక్కెర తక్కువగా ఉంటుంది. కొన్ని రకాల చాక్లెట్ లల్లో చక్కెర ఎక్కువగా ఉంటుంది. చక్కెర, క్యాలరీలు, కొవ్వు ఉండే చాక్లెట్ లను ఎక్కువగా తీసుకోవడం వల్ల మేలు కంటే హానే ఎక్కువగా కలుగుతుంది. కనుక వీటిని వైద్యుడి సలహా మేరకు మితంగా తీసుకోవడం చాలా ముఖ్యమని వైద్యులు సూచిస్తున్నారు.

## వెల్ది మోడల్ స్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) ఫిబ్రవరి 27: మండలంలోని వెల్ది మోడల్ స్కూల్లో 2025-26 విద్యా సంవత్సరంలో వార్షిక పరీ క్షలు రాయనున్న పదవ తరగతి విద్యార్థులకు తొమ్మిదో తరగతి విద్యార్థులు శుక్రవారం వీడ్కోలు సమావేశంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పాలకుర్తి శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి వార్షిక పరీక్షలలో అత్యుత్తమ ర్యాంకులు సాధించి పాఠశాలతో పాటు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలని అన్నారు. కార్య క్రమంలో ఉపాధ్యాయులు కందగట్ల గణేష్, దారం శ్రీను, మల్లం శ్రీధర్, కట్టా రాజు, మోహన్ రావు, రవి, బాలరాజు, రాజయ ణ్య, బాలునాయక్, రుద్రమ దేవి, గడ్డం జయశ్రీ, వినీల, సౌజన్యప్రియ, పార్వతి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## శరీర బరువు తగ్గాలని చూస్తున్నారా.. అయితే పసుపును ఇలా వాడండి..



శరీర బరువు తగ్గించడానికి అనేక రకాల ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. సమతుల్య ఆహారాన్ని తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, జీవనశైలిలో మార్పులు చేసుకోవడం వంటివి అనేకం చేస్తూ ఉంటారు. ఇది అంతా కూడా ఒక పెద్ద ప్రక్రియ అని చెప్పవచ్చు. ఇవన్నీ చేస్తూనే కొన్ని మూలికలను తీసుకోవడం వల్ల జీవక్రియ వేగం పెరగడం, జీర్ణక్రియ మెరుగుపడడం, ఆకలి తగ్గడం వంటివి జరుగుతాయి. ఇవన్నీ కూడా బరువు తగ్గడానికి మద్దతు ఇస్తాయని చెప్పవచ్చు. బరువు తగ్గడానికి మరింత మద్దతును ఇచ్చే వాటిల్లో ప్రసిద్ధమైనది పసుపు అని చెప్పవచ్చు. పసుపు అందరికీ తెలిసిందే. దీని వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. పసుపు వాపును తగ్గించడంలో, కొవ్వును తగ్గించడంలో, శరీర బరువును తగ్గించడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది.

### బరువు తగ్గించే లక్షణాలు..

పసుపులో కర్కుమిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది శోథ నిరోధక లక్షణాలతో పాటు, బరువును తగ్గించే లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. కర్కుమిన్ శరీర ద్రవ్యరాశి సూచిక, బరువు, నడుము చుట్టుకొలతను తగ్గించడం ద్వారా జీవక్రియలను మెరుగుపరుస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి. అంతేకాకుండా కర్కుమిన్ ను తీసుకోవడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ పెరుగుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. కొవ్వు పేరుకుపోకుండా అడ్డుకుంటుంది. ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచడం ద్వారా శరీర బరువు నియంత్రణలో మరింత ప్రభావవంతంగా పని చేస్తుంది. బరువు తగ్గాలనుకునే వారు ఆహారంలో భాగంగా పసుపును సరైన పద్ధతిలో తీసుకోవడం కూడా చాలా ముఖ్యం. బరువు తగ్గాలనుకునే వారు పసుపును తీసుకునే సరైన మార్గాల్లో పసుపు నీరు కూడా ఒకటి. ఇది చాలా సులభమైన మార్గం. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో ఒక టీ స్పూన్ పసుపు, చిటికెడు నల్ల మిరియాల పొడి వేసి కలపాలి. ఈ నీటిని ఉదయం పరగడుపున తీసుకోవాలి. ఇలా చేయడం వల్ల శరీర బరువు తగ్గుతుంది.

### పసుపు టీ..

అదేవిధంగా పసుపు టీని కూడా తయారు చేసి తీసుకోవచ్చు. నీటిలో ఒక టీ స్పూన్ పసుపు, చిటికెడు నల్ల మిరియాల పొడివేసి బాగా మరిగించాలి. తరువాత ఈ నీటిని గోరు వెచ్చగా తాగాలి. ఇలా చేయడం వల్ల శరీర జీవక్రియల వేగం పెరిగి వేగంగా బరువు తగ్గవచ్చు. అలాగే ఒక కప్పు పాలల్లో చిటికెడు నల్లమిరియాల పొడి, ఒక టీ స్పూన్ పసుపు, కొద్దిగా తేనె వేసి కలిపి తీసుకోవచ్చు. ఇలా తీసుకోవడం వల్ల కూడా సులభంగా బరువు తగ్గవచ్చు. పసుపు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. కానీ దీనిని తీసుకునే విషయంలో జాగ్రత్తలు వహించడం కూడా చాలా అవసరం. ఆరోగ్య సమస్యలతో బాధపడే వారు, ఇతర అనారోగ్య సమస్యలకు మందులు వాడే వారు పసుపును తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం చాలా అవసరం. అలాగే దీనిని మితంగా తీసుకోవాలి. పసుపును అతిగా తీసుకోవడం వల్ల జీర్ణ సమస్యలు, పొట్టలో అసౌకర్యం వంటి సమస్యలు తలెత్తే అవకాశం కూడా ఉందని వైద్యులు సూచిస్తున్నారు.

# కామెడీలో కథాత్మక జోడింపు

**విష్ణు విన్యాసం మూవీ**


శ్రీవిష్ణుని మ్యాన్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ అనే పేరుంది. దానికి తగ్గట్టే 'విష్ణు విన్యాసం' సినిమాను మొదట్నుంచీ పూర్తి వినోదాత్మక చిత్రంగా ప్రచారం చేశారు. శ్రీవిష్ణు కామెడీ మూవీ అనగానే ఆడియన్స్‌లో అంచనాలు కామన్. దాంతో నిర్మాణంలో ఉండగానే సినిమాపై హైప్ మొదలైంది. దానికి తగ్గట్టు ప్రచార చిత్రాలు కూడా సినిమాపై అంచనాలు పెంచాయి. 'విష్ణు విన్యాసం' అనే టైటిల్ పెట్టి తొలి అడుగులోనే ఆడియన్స్‌లో మార్కులు కొట్టేశాడు దర్శకుడు యదునాథ్ మారుతీరావు. విష్ణు(శ్రీవిష్ణు) ఓ కాలేజ్‌లో ట్రైనీ లెక్చరర్‌గా పని చేస్తుంటాడు. తను పర్మినెంట్ అవ్వాలంటే అల్రెడీ అక్కడ పనిచేస్తున్న లెక్చరర్స్‌లో ఎవరో ఒకరి దగ్గర అసిస్టెంట్‌గా కొన్నాళ్లు పనిచేయాలి. తనెవరి దగ్గరైతే పనిచేశాడో.. వాళ్లకు విష్ణు ప్రవర్తన, కేపబులిటీ నచ్చితే.. వాళ్లు కాలేజ్ హై కమాండ్‌కి రిఫర్ చేస్తే అప్పుడు అతను పర్మినెంట్ లెక్చరర్ అవుతాడు. దీనికోసం సర్వవిధాలా ప్రయత్నిస్తుంటాడు విష్ణు. అయితే.. విష్ణుని ఎలాగైనా కాలేజ్ నుంచి పంపించేయాలని కొందరు లెక్చరర్స్ ప్రయత్నిస్తుంటారు. విష్ణుని ఎవరి దగ్గరా చేరనీయకుండా పావులు కదుపుతుంటారు. ఇలాంటి పరిస్థితుల్లో అదే కాలేజ్‌లో పనిచేస్తున్న లేడీ లెక్చరర్ మనీషా(నయన్‌సారిక) విష్ణుని తన అసిస్టెంట్‌గా చేర్చుకుంటుంది. మనీషా అదొక టైప్. అన్ని వ్యసనాలూ ఉన్నట్టు కనిపిస్తున్న మనీషా దగ్గర తప్పక పనిచేస్తుంటాడు విష్ణు. కొన్ని నాటకీయ పరిణామాల కారణంగా మనీషా, విష్ణు ప్రేమలో పడతారు. పెళ్లి కూడా చేసుకోవాలనుకుంటారు. ఇలాంటి పరిస్థితుల్లో విష్ణుకు మనీషాకు సంబంధించిన ఓ నిజం తెలుస్తుంది. ఇంతకీ



ఏవిటా నిజం? అసలు అన్ని వ్యసనాలూ ఉన్న అమ్మాయిలా మనీషా ఎందుకు కనిపించింది? అసలు శ్రీవిష్ణుకు మనీషా ఎందుకు దగ్గరైంది? మనీషాకూ, విష్ణుకీ పెళ్లి జరిగిందా? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానమే మిగతా కథ. కథలోని కాంప్లిట్టే వైరైటీగా ఉంది. ప్రారంభం నుంచి ప్రశ్నలతోనే కథను మొదలుపెట్టాడు దర్శకుడు యదునాథ్ మారుతీరావు. జాతకాలను అతిగా విశ్వసించే హీరో.. జాతకంలో ఉండకూడని లోపం ఉన్న హీరోయిన్. ఇలాంటి ఇద్దరూ ప్రేమలో పడితే?.. అనేది ఈ కథలో కొత్తపాయింట్. దాన్ని దర్శకుడు మారుతీరావు వినోదాత్మకంగా చెప్పాడు. ఒకానొక దశలో హీరోయిన్ క్యారెక్టర్‌పైనే ఆడియన్స్‌కి అనుమానం కలిగేలా చేశాడు. ఈ క్రమంలో బాగా నవ్వించాడు కూడా. ఇంట్రవెల్ బ్యాంగ్‌లో అసలు విషయం రివీల్ చేసి, అందరికీ షాక్ ఇచ్చాడు. సెకాండాఫ్ అంతా అసలు కథను నడిపించాడు. చివరకు వినోదాత్మకంగా ముగింపు పలికాడు. ఓ విధంగా ఇది హీరోయిన్ కథ. ఆమె జీవితంలోకి హీరో రావడం, ఆమె జీవితానికి ఓ అర్థాన్నివ్వడంతో కథ ముగిసింది. మొత్తంగా ప్రథమార్ధం కామెడీగా, ద్వితీయార్ధం కాస్తంత కామెడీ, కాస్తంత ఎమోషన్స్‌తో సరదాగా సినిమా గడిచిపోయింది..ఎప్పటిలాగే మంచి జోష్‌తో తెరపై శ్రీవిష్ణు సందడి చేశారు. మ్యాన్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ అనే బిరుదుని సార్థకం చేశాడు. ఇక ఇందులో కీలక పాత్ర పోషించిన నయన్‌సారిక కూడా చాలా బాగా నటించింది. నిజానికి ఆ అమ్మాయిది చాలా బరువైన పాత్ర. అతి తక్కువ పిరియడ్‌లో ఇంత మంచి పాత్ర దొరకడం నిజంగా తన అదృష్టమే. ఇక కమెడియన్ సత్య ఎప్పటిలాగే అందర్నీ నవ్వించాడు. ఇక మిగతా నటీనటులంతా తమతమ పాత్రలకు న్యాయం చేశారు.

# విరోష్ జంట పోస్టులకు మిలియన్లకొద్దీ వ్యూస్

టాలీవుడ్ స్టార్ కపుల్ విజయ్ దేవరకొండ-రష్మికలు మూడు ముళ్ల బంధంతో ఒక్కటయిన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 26, గురువారం ఉదయం 10 గంటల 10 నిమిషాలకు విజయ్, రష్మిక మెడలో తాళి కట్టడంతో వీరి వివాహం సంప్రదాయబద్ధంగా పూర్తయ్యింది. కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే హాజరైన ఈ వేడుక రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో హిందూ సాంప్రదాయాల ప్రకారం ఘనంగా జరిగింది. పెళ్లి అనంతరం నూతన దంపతులు తమ ఆనందాన్ని అభిమానులతో పంచుకున్నారు. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా వివాహ వేడుక ఫోటోలను షేర్ చేస్తూ రష్మిక హృదయాన్ని తాకే సందేశాన్ని పోస్ట్ చేశారు. హాయ్ మై లవ్స్.. నా భర్త విజయ్ దేవరకొండని పరిచయం చేస్తున్నాను అంటూ ప్రారంభించిన ఆమె, విజయ్ తన జీవితంలో ఎంత ప్రత్యేకమో భావోద్వేగంగా వివరించారు. నిజమైన ప్రేమ అంటే ఏమిటో చూపించిన వ్యక్తి విజయ్ అని, ప్రతిరోజూ పెద్ద కలలు కనమని ప్రోత్సహించిన వ్యక్తి ఆయనేనని చెప్పారు. తనలోని పాజిటివిటీని వెలికితీసిన వ్యక్తి విజయ్ అంటూ, 'నేను ఈ వ్యక్తి గురించి ఒక పుస్తకం రాయగలను' అని రష్మిక పలు ఫొటోలు షేర్ చేశారు. అలానే విజయ్ దేవరకొండ కూడా భావోద్వేగ పోస్టుతో అభిమానులను ఆకట్టుకున్నారు. ఒక రోజు ఆమెను చాలా మిస్ అయ్యాను. ఆమె ఉంటే నా రోజు ఇంకా బాగుండేదని అనిపించింది. ఆమెతో ఉంటే ఎక్కడైనా ఇంటి అనుభూతి కలుగుతుందని భావించాను. అందుకే నా బెస్ట్ ఫ్రెండ్‌ను నా భార్యగా చేసుకున్నాను. 26.02.2026' అంటూ తన ప్రేమను వ్యక్తం చేస్తూ పిక్స్ షేర్ చేశారు. అయితే విజయ్ దేవరకొండ పెట్టిన పోస్ట్‌కి కొద్ది గంటలలోనే 13 మిలియన్స్‌కి పైగా వ్యూస్ రాగా, రష్మిక పోస్ట్‌కి 15 మిలియన్స్‌కి పైగా వ్యూస్ వచ్చినట్టు తెలుస్తుంది. అంటే ఇద్దరికి కలిపి 28 మిలియన్స్‌కి పైగానే వ్యూస్



వచ్చాయి. ఇది సరికొత్త రికార్డ్ అంటున్నారు. భారతీయ సెలబ్రిటీల వివాహ జీవితాలలో ఇదో సరికొత్త రికార్డ్ అని చెబుతున్నారు. ఇక వీరి రిసెప్షన్ మార్చి 4న హైదరాబాద్ వేదికగా అట్టహాసంగా జరగనున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ నూతన దంపతులు కలిసి రణబాలి అనే పీరియడ్ యాక్షన్ డ్రామాలో నటిస్తున్నారు. భార్యాభర్తలుగా మారిన తర్వాత వీరిద్దరూ కలిసి నటిస్తున్న తొలి చిత్రం ఇదే కావడం విశేషం..

## దీపిక అవకాశాలు చేజార్చుకుంటోందా ?

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణెలి ఇటీవల వరుస వార్తలతో ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారుతున్నారు. ఆమె కండీషన్స్ కారణంగా ఇప్పటికే ఒప్పుకున్న ప్రాజెక్టులు చేజారిపోతున్నాయనే ప్రచారం గత కొద్ది రోజులుగా నడుస్తోంది. ముఖ్యంగా టాలీవుడ్‌లో భారీ స్థాయిలో తెరకెక్కుతున్న స్పిరిట్, కల్కి 2 చిత్రాల నుంచి ఆమె బయటకు వచ్చినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా మరో హాలీవుడ్ అవకాశం కూడా చేజారిందనే టాక్ వినిపిస్తోంది. హాలీవుడ్‌లో పాపులర్ సిరీస్‌గా రూపొందిన ది వైట్ లోటస్ నాలుగవ సీజన్ కోసం దీపికా పదుకొనే పేరును మేకర్స్ పరిశీలించినట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. గ్లోబల్ రీచ్ ఉన్న ఈ సిరీస్‌లో నటించే అవకాశం దక్కింది అంటే అంతర్జాతీయంగా మంచి గుర్తింపు దక్కే అవకాశం ఉంటుంది. అయితే ఈ ప్రాజెక్ట్ కోసం మేకర్స్ ఆమెను ఆడిషన్‌కు రావాలని కోరినట్లు సమాచారం. కానీ, తాను ఆడిషన్‌కు



హాజరు కాలేనని దీపికా స్పష్టం చేసినట్లు టాక్ వినిపిస్తోంది. దీంతో ఆమె స్థానంలో మరో నటిని ఎంపిక చేసుకునే దిశగా 'ది వైట్ లోటస్' టీమ్ ముందుకు సాగిందని తెలుస్తోంది. ప్రముఖ అంతర్జాతీయ సిరీస్‌లో నటించే అవకాశం కోల్పోయిందనే వార్తలతో దీపికా అభిమానులు నిరాశకు గురవుతున్నారు. ఇప్పటికే కొన్ని పెద్ద ప్రాజెక్టుల నుంచి బయటకు వచ్చిన నేపథ్యంలో, హాలీవుడ్ కమ్‌బ్యాక్‌కు ఇది మంచి అవకాశంలా భావించకుండా ఇలా ఎందుకు బయటకు వచ్చిందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

## నల్ల నువ్వులను ఆహారంలో భాగం చేసుకుంటే కలిగే అద్భుతమైన ప్రయోజనాలు ఇవే

నువ్వులను ఎంతో కాలంగా ఆహారంలో భాగంగా తీసుకుంటున్నారు. నువ్వులు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిని తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. అలాగే నువ్వుల్లో తెల్ల నువ్వులు, నల్ల నువ్వులు అని రెండు రకాలు ఉంటాయి. చాలా మంది తెల్ల నువ్వులను ఎక్కువగా ఉపయోగిస్తారు. తెల్ల నువ్వులు మాత్రమే ఆరోగ్యానికి మేలు చేస్తాయని భావిస్తారు. కానీ తెల్ల నువ్వుల లాగా నల్ల నువ్వులు కూడా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇవి కూడా అనేక పోషకాలను, ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటాయి. నల్ల నువ్వులు కూడా ఒక సూపర్ ఫుడ్ అని చెప్పవచ్చు. ఎముకలకు, నరాలకు, స్నాయువులకు, చర్మ ఆరోగ్యానికి ఇవి ఎంతో మద్దతును ఇస్తాయి. ఆయుర్వేదంలో నల్ల నువ్వులు ఒక శక్తివంతమైన ఆహార కేంద్రంగా పరిగణించబడతాయి. నల్ల నువ్వులను తీసుకోవడం వల్ల శరీరానికి అందే పోషకాల గురించి, శరీరానికి కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

**ఎముకల దృఢత్వానికి..**

నల్ల నువ్వుల్లో క్యాల్షియం, ఖనిజాలు సమృద్ధిగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల ఎముకలు, దంతాలు బలంగా తయారవుతాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వులను కలిగి ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల తగినంత శక్తి లభించడంతో పాటు కణజాలాల ఆరోగ్యం మెరుగుపడుతుంది. నల్ల నువ్వులు కండరాల మరమ్మత్తుకు, పెరుగుదలకు అవసరమయ్యే ప్రోటీన్, అమైనో ఆమ్లాలను కూడా కలిగి ఉంటాయి. ఈ నువ్వుల్లో యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. ఇవి కణజాలాలను దెబ్బతినకుండా రక్షించడంలో సహాయపడతాయి. మొత్తం జీవశక్తికి మద్దతును ఇస్తాయి.

## ఉదయపూర్ ఎయిర్‌పోర్టులో కొత్త జంట సందడి



టాలీవుడ్ స్టార్ కపుల్ విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. 26న రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో అత్యంత వైభవంగా వీరి వివాహం జరిగింది. అయితే పెళ్లయిన మరుసటి రోజు ఈ నూతన వధూవరులు ఉదయ్‌పూర్ ఎయిర్‌పోర్ట్‌లో ప్రత్యక్షమవడంతో అక్కడ ఒక్కసారిగా సందడి నెలకొంది. కొత్త పెళ్లికూతురు రష్మిక ఎరుపు రంగు సంప్రదాయ దుస్తుల్లో మెరిసిపోగా, విజయ్ స్టైలిష్ ఇండో-వెస్ట్రన్ అవుట్‌ఫిట్‌లో రాజసం ఉట్టిపడేలా కనిపించారు. తమ అభిమాన జంటను చూడటానికి ఎయిర్‌పోర్ట్‌కు భారీగా చేరుకున్న అభిమానులకు విజయ్, రష్మిక చిరునవ్వుతో అభివాదం చేస్తూ, ఫ్లయింగ్ కిసెస్ ఇస్తూ ఉత్సాహపరిచారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. వీరు నేరుగా ఢిల్లీ వెళ్లి ప్రధాని మోదీని, కేంద్రమంత్రి అమిత్ షాను కలిశారు.

## ప్రాణస్నేహితులిద్దరూ వివాహంతో ఒక్కటయ్యారు

**కళ్యాణి ప్రియదర్శన్ పోస్ట్**



క్యూట్ కపుల్ విజయ్ దేవరకొండ-రష్మిక మందన్నా వివాహ బంధంతో ఒక్కటైన విషయం తెలిసిందే. పెళ్లి అనంతరం విజయ్?రష్మిక తమ వివాహ వేడుక ఫోటోలను సోషల్ మీడియా ద్వారా అభిమానులతో పంచుకున్నారు. దీంతో 'విరోష్' జంటకు అభిమానుల నుంచి శుభాకాంక్షల వెల్లువ కురుస్తోంది.

ఇదిలా ఉండగా, రష్మికకు స్నేహితురాలైన కళ్యాణి ప్రియదర్శన్ సోషల్ మీడియా వేదికగా చేసిన పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. విజయ్-రష్మికల పెళ్లి ఫోటోను షేర్ చేస్తూ ఆమె భావోద్వేగంగా రాసుకొచ్చారు. అత్యంత దయగల అమ్మాయి తన ప్రాణ స్నేహితుడిని వివాహం చేసుకోవడం నేను చూశాను. ఆమె అతడి వైపు అడుగులు వేస్తూ వస్తున్నప్పుడు ఇద్దరి కళ్లలో కనిపించిన ఆనందభాష్పాలు వారి ప్రేమకు గుర్తులుగా మారాయి అంటూ పేర్కొన్నారు. అలాగే, ఆమె ప్రతి అడుగు ఎన్నో భావోద్వేగ క్షణాలను మోసుకువస్తున్నట్టుగా అనిపించింది. వారి మౌనమే ప్రతిదానికి సమాధానంగా నిలిచింది. స్నేహంగా మొదలై ప్రేమగా మారిన ఈ జంటను ఇలా చూడటం నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నా. వీరికి ఇది మరో అందమైన ప్రారంభం అని కళ్యాణి తన పోస్ట్‌లో తెలిపారు. కళ్యాణి ప్రియదర్శన్ చేసిన ఈ ఎమోషనల్ పోస్ట్ సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతోంది. అభిమానులు ఆమె పోస్ట్‌ని షేర్ చేస్తూ, నూతన దంపతులకు మరోసారి శుభాకాంక్షలు తెలుపుతున్నారు.గీతా గోవిందం, డియర్ కామ్రేడ్ చిత్రాలలో కలిసి నటించిన ఈ జంట ఇప్పుడు భార్య భర్తలుగా మారారు. స్నేహం ప్రేమగా మారి ఇప్పుడు వివాహ బంధంతో ఒకటవ్వడం అభిమానులను ఆనందంలో ముంచెత్తుతోంది.టాలీవుడ్‌లో ఈ పెళ్లి వేడుక హాట్ టాపిక్‌గా మారగా, సెలబ్రిటీలు, ఫ్యాన్స్ సోషల్ మీడియా వేదికగా కొత్త జంటకి ఆశీస్సులు అందిస్తున్నారు.

## అభిషేక్‌పై యువరాజ్ సింగ్ ప్రశంసలు



టీమ్ఇండియా యంగ్ బ్యాటర్ అభిషేక్ శర్మ ఎట్టకేలకు ఫామ్‌లోకి వచ్చాడు. ఈ టోర్నమెంట్?లో వరుసగా నాలుగు ఇన్నింగ్స్‌ల్లో ఘోరంగా విఫలమైన ఈ యువ ఓపెనర్ తాజాగా జింబాబ్వేతో మ్యాచ్?లో అర్ధ శతకంతో రాణించాడు. 30 బంతుల్లో 55 పరుగులు చేసి, తన ఫామ్?పై మేనేజ్?మెంట్?కు ఉన్న అనుమానాలన్నింటినీ పటాపంచలు చేశాడు. ఈ క్రమంలోనే అతడి ఇన్నింగ్స్?పై మాజీ క్రికెటర్, తన మెంటార్? యువరాజ్ సింగ్ మోటివేషనల్ మెసేజ్ పంపించాడు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్?ఫామ్ ఇన్?స్టాగ్రామ్?లో స్టోరీ షేర్ చేశాడు. అభిషేక్ ఇన్నింగ్స్?పై ప్రశంసలు కురిపిస్తూ మెసేజ్ రాసుకొచ్చాడు. 'అర్థంలేని చర్చలు జరుగుతున్నప్పుడు బ్యాటింగ్ తోనే మాట్లాడావు. అభిషేక్ సార్ ఇది మంచి ప్రదర్శన. ఇలాగే ముందుకు సాగిపో' అని ఇన్?స్టా స్టోరీ రాసుకొచ్చాడు. అయితే ఈ టోర్నీలో అభిషేక్ వరుసగా ఫెయిల్ అవ్వడంతో అతడిపై తీవ్రంగా విమర్శలు వచ్చాయి. అందుకే అతడికి మద్దతుగా యువీ ఈ మెసేజ్ షేర్ చేశాడని ఫ్యాన్స్ అనుకుంటున్నారు. అలాగే ఈ మ్యాచ్?లో ఆకట్టుకున్న హార్దిక్ పాండ్య, అర్షదీప్ సింగ్?పై కూడా యువీ ప్రశంసలు కురిపించాడు. 'అద్భుతమైన పవర్ హిట్టింగ్. ఇన్నింగ్స్?ను అద్భుతంగా ముగించావు' అని హార్దిక్?ను ప్రశంసించగా, 'స్పీడ్?స్టర్ అర్షదీప్ ట్రిపుల్ ధమాకా. సరైన సమయంలో వికెట్లు తీసి ప్రత్యర్థులను ఒత్తిడిలోకి నెట్టావు' అని యువీ పోస్టు చేశాడు. ఇటీవల అభిషేక్ విఫలం అవ్వడం వల్ల అతడు తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నాడు. ఈ క్రమంలోనే పాకిస్థాన్ మాజీ క్రికెటర్ మహ్మద్ ఆమిర్ కూడా అభిషేక్?పై తీవ్ర విమర్శలు గుప్పించాడు. 'అభిషేక్?కు డిఫెన్సివ్ క్రికెట్ ఆడడం రాదు. స్కిల్స్? లేవు, అతడు ఓ స్లోగర్ మాత్రమే' అని వ్యాఖ్యానించాడు. అయితే ఆమిర్ వ్యాఖ్యలకు తాజాగా టీమ్ఇండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ కౌంటర్ ఇచ్చాడు. తన యూట్యూబ్ ఛానెల్?లో దీనిపై మాట్లాడాడు. 'అభిషేక్?పై మహ్మద్ ఆమిర్ చేసిన కామెంట్స్? తాలూకు వీడియోలు సోషల్ మీడియాలో వైరల్?గా మారాయి. అయితే 'ఏ విధంగా అభిషేక్ మీకు స్లాగర్?గా కనిపిస్తున్నాడు?'. అతని ఆటతీరు గురించి మాట్లాడొచ్చు.

## అర్ష్‌దీప్ సింగ్ సరికొత్త చరిత్ర



ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2026లో టీమిండియా జైత్రయాత్ర కొనసాగుతోంది. గురువారం చెన్నై వేదికగా జరిగిన సూపర్-8 పోరులో భారత్ 72 పరుగుల తేడాతో జింబాబ్వేను చిత్తు చేసింది. ఈ విజయంతో భారత్ సెమీఫైనల్ బెర్త్‌కు అడుగు దూరంలో నిలిచింది. ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 256 పరుగులు చేసింది. ఇది టీ20ల్లో భారత్‌కు అత్యధిక స్కోరు కాగా, వరల్డ్ కప్ చరిత్రలో రెండో అతిపెద్ద స్కోరు. బ్యాటర్లు శివాలెత్తిన వేళ, బౌలింగ్‌లో అర్ష్‌దీప్ సింగ్ సరికొత్త రికార్డులతో చరిత్ర సృష్టించాడు. ఈ మ్యాచ్‌లో టీమిండియా యువ పేసర్ అర్ష్‌దీప్ సింగ్ రికార్డుల వేట సాగించాడు. జింబాబ్వేపై 4 ఓవర్లలో కేవలం 24 పరుగులిచ్చి 3 కీలక వికెట్లు పడగొట్టాడు. ఈ క్రమంలో టీ20 వరల్డ్ కప్ చరిత్రలో భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. ఇప్పటివరకు 33 వికెట్లతో అగ్రస్థానంలో ఉన్న జస్ప్రీత్ బుమ్రాను అర్ష్‌దీప్ అధిగమించాడు. కేవలం 19 మ్యాచుల్లోనే అర్ష్‌దీప్ 35 వికెట్లు తీసి ఈ ఘనత సాధించడం విశేషం. బుమ్రా 23 మ్యాచుల్లో 33 వికెట్లు తీయగా, అశ్విన్ (32 వికెట్లు), హార్దిక్ పాండ్యా (29 వికెట్లు) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. అంతేకాకుండా టీ20 వరల్డ్ కప్ చరిత్రలో ఒక లెఫ్ట్ ఆర్మ్ పేసర్‌గా అత్యధిక వికెట్లు తీసిన ప్రపంచ రికార్డును కూడా అర్ష్‌దీప్ తన పేరిట రాసుకున్నాడు. న్యూజిలాండ్ స్టార్ బౌలర్ ట్రెంట్ బౌల్ట్ (34 వికెట్లు) రికార్డును అతను బద్దలు కొట్టాడు. 257 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన జింబాబ్వేను భారత బౌలర్లు కట్టడి చేశారు. ఆ జట్టు ఓపెనర్ బ్రయన్ బెనెట్ (97 నాటౌట్) ఒంటరి పోరాటం చేసినా, మిగిలిన వారు విఫలమవడంతో జింబాబ్వే 184 పరుగులకే పరిమితమైంది. అర్ష్‌దీప్ మినహా మిగిలిన భారత బౌలర్లు పరుగులు ధారాళంగా సమర్పించుకోవడం కొసమెరుపు. భారత్ సాధించిన ఈ విజయంతో సౌతాఫ్రికా సెమీఫైనల్‌కు అర్హత సాధించగా, గ్రూప్-1 నుంచి రెండో సెమీస్ బెర్త్ కోసం భారత్, వెస్టిండీస్ మధ్య పోటీ నెలకొంది. ఆదివారం వెస్టిండీస్‌తో జరగబోయే మ్యాచ్‌లో గెలిస్తే భారత్ అధికారికంగా సెమీస్ చేరుతుంది. బ్యాటింగ్‌లో అభిషేక్ శర్మ విధ్వంసానికి సునీల్ గవాస్కర్ వంటి దిగ్గజాలే ఫిదా అవ్వగా, బౌలింగ్‌లో అర్ష్‌దీప్ సింగ్ స్వదేశీ బుమ్రాగా తన ముద్ర వేస్తున్నాడు. భారత్ ఇదే ఫామ్ కొనసాగిస్తే రెండోసారి టీ20 ప్రపంచ కప్ అందుకోవడం ఖాయమని అభిమానులు ఆశిస్తున్నారు.

## పాకిస్థాన్ మాజీ పేసర్ మహమ్మద్ అమీర్ కు అశ్విన్ కౌంటర్

టీమిండియా ఓపెనర్ అభిషేక్ శర్మపై మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ప్రశంసల జల్లు కురిపించాడు. అతనిది అసూయపడే బ్యాట్ స్వింగ్ అని కొనియాడాడు. అభిషేక్ శర్మ గాలిగాడంటూ పాకిస్థాన్ మాజీ పేసర్ మహమ్మద్ అమీర్ చేసిన వ్యాఖ్యలకు అశ్విన్ తనదైన శైలిలో కౌంటరిచ్చాడు.ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో వరుసగా మూడు మ్యాచ్‌ల్లో డకౌట్ అయిన అభిషేక్ శర్మ.. జింబాబ్వేతో మ్యాచ్‌లో హాఫ్ సెంచరీతో ఎట్టకేలకు ఫామ్ అందుకున్నాడు. 30 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లతో 55 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌లో భారత్ 72 పరుగులతో గెలిచి సెమీస్ ఆశలను సజీవంగా ఉంచుకుంది. ఈ మ్యాచ్ అనంతరం తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన అశ్విన్.. అభిషేక్ శర్మను కొనియాడుతూ... మహమ్మద్ అమీర్‌కు కౌంటరిచ్చాడు.

# రింకు తండ్రి ఖాన్‌చంద్ సింగ్ అనారోగ్యంతో మృతి



టీమ్ ఇండియా క్రికెటర్ రింకు సింగ్ కుటుంబంలో విషాదం నెలకొంది. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన తండ్రి ఖాన్‌చంద్ సింగ్ అనారోగ్యంతో మృతిచెందారు. స్టేజ్-4 కాలేయ క్యాన్సర్‌తో పోరాడుతూ, శుక్రవారం తెల్లవారుజామున నొయిడాలోని ఓ ఆస్పత్రిలో మరణించారు. తండ్రి అనారోగ్యం విషయం తెలిసిన వెంటనే హుటాహుటిన చికిత్స పొందుతున్న నోయిడాలోని ఆస్పత్రికి రింకూ వెళ్లారు. ఈ నేపథ్యంలోనే గురువారం రాత్రి జరిగిన జింబాబ్వే మ్యాచ్?కు రింకూ దూరమయ్యారు.ఫిబ్రవరి 26న చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో జింబాబ్వేతో జరిగిన 2026 టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌లో రింకు ఆడలేదు. తండ్రి ఆరోగ్య పరిస్థితి బాగోలేదని కారణంగా జట్టు నుంచి బయటికి వెళ్లిన రింకు, తండ్రి మరణంతో మళ్లీ జట్టు నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. అతడి స్థానంలో సంజు శాంసన్?ను తీసుకున్నారు. దీంతో అతడు జింబాంబ్వేతో ఆడాల్సిన మ్యాచ్?లో స్థానం కోల్పోయాడు. అభిషేక్ శర్మతో కలిసి సంజు శాంసన్న ఆ మ్యాచ్?లో ఓపెనింగ్ చేశాడు.రింకు తండ్రి తన కుటుంబాన్ని పోషించడానికి, తన పిల్లలకు మంచి జీవితం అందించడానికి చాలా కృషి చేశారు. గ్యాస్? డెలివరీ మ్యాన్?గా పనిచేస్తూ కుటుంబానికి కావాల్సినవన్నీ సమకూర్చేవారు. కుటుంబం ఆర్థిక పరిస్థితి ఎదుర్కొంటున్నప్పటికీ రింకుకు క్రికెటర్?పై ఉన్న ఆసక్తి గమనించి అతడి కలలు నెరవేర్చేందుకు మద్దతుగా నిలిచాడు. మరోవైపు రింకూ సింగ్ తండ్రి మరణంపై భారత మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ కూడా స్పందించారు. రింకు తన క్రికెట్ బాధ్యతలకు కట్టుబడి ఉన్నప్పటికీ, ఈ సమయంలో అతని కుటుంబానికి ఇది చాలా కష్టమైన సమయం అని తెలిపారు. రింకు తండ్రి మరణం వార్త విని ఆయన చాలా బాధపడ్డారని, తన ప్రార్థనలు ఎల్లప్పుడూ రింకు కుటుంబంతో ఉంటాయని పేర్కొన్నారు. ఇటీవల ఈ విషయంపై రింకు మాజీ కోచ్? మసూద్ అమిని స్పందిస్తూ ఖాన్చంద్ సింగ్ అడ్వాన్స్?డ్? స్టేజ్ లివర్ క్యాన్సర్?తో పోరాడుతున్నాడని, అనారోగ్యం చివరి దశలో ఉందని చెప్పారు. కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయన కాలేయ క్యాన్సర్?తో బాధపడుతున్నారు. గత మూడు, నాలుగు రోజులుగా ఆయన వెంటిలేటర్పై ఉన్నారు" అని అమిని అప్పట్లో చెప్పారు. కాగా, గతేడాది జూన్? 8న రింకు సింగ్ సమాజ్? వాది పార్టీ ప్రియ సరోజ్?తో నిశ్చితార్థం చేసుకున్నారు. అతి చిన్న వయసులోనే లోక్?సభకు ఎంపీగా ఎన్నికైన వారిలో పిరయా సరోజ్? ఒకరిగా నిలిచారు. అయితే వీరి వివాహం మూడు నెలల్లో జరగాల్సి ఉండగా కొన్ని కారణాల వల్ల వాయిదా పడుతూ వస్తుంది. అయితే తాజా సమాచారం ప్రకారం వీరి వివాహం 2026 జూన్?లో జరిగే అవకాశం ఉందని తెలిపారు. కానీ ఇదే సమయంలో రింకు తండ్రి అనారోగ్యంతో మరణించడంతో పెళ్లి మరింత వాయిదా పడే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ విషయం తెలుసుకున్న అభిమానులు రింకు కుటుంబానికి సానుభూతి తెలుపుతున్నారు. ఇలాంటి కఠిన పరిస్థితుల్లో రింకు దృఢంగా నిలవాలని కోరుకుంటున్నారు. పరిస్థితులు అన్నీ సర్దుమణిగిన త్వరగా జట్టు?తో కలిసి మరిన్ని మ్యాచ్?లు ఆడాల్సిందిగా సోషల్? మీడియాలో కామెంట్స్? ద్వారా తెలుపుతున్నారు. రింకు వరల్డ్‌కప్‌లో బ్యాటింగ్ విషయంలో మిశ్రమ ఫలితాలు అందుకున్నాడు. ఐదు ఇన్నింగ్స్‌లో మొత్తం 24 పరుగులు మాత్రమే చేశారు, అందులో రెండు సార్లు ఔట్ కాకుండా నిలిచాడు. ప్రస్తుతం గణంకాల ప్రకారం రింకు సింగ్? భారత టీ20 జట్టులో కీలక ఆటగాడుగా కొనసాగుతున్నారు. అంతర్జాతీయ టీ20 ఫార్మాట్?లో 45 మ్యాచ్?లు, 665 పరుగులు, 155.74 స్ట్రైక్ రేట్?ను సంపాదించాడు. ఐపీఎల్? ఫార్మాట్?లో 59 మ్యాచ్లు, 1099 పరుగులు, 145.18 స్ట్రైక్? రేట్? సంపాదించాడు.

# గంభీర్-సూర్య వేసిన మాస్టర్ ప్లాన్ అదుర్స్



ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2026లో టీమిండియా యువ ఓపెనర్ అభిషేక్ శర్మ ఎట్టకేలకు తన పవర్ ఏంటో చూపించాడు. సూపర్ 8 దశలో జింబాబ్వేతో జరిగిన మ్యాచ్‌లో ఈ లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ సిక్సర్ల సునామీ సృష్టించాడు. ఈ టోర్నమెంట్‌లో ఇప్పటివరకు వరుసగా మూడు సార్లు డకౌట్ (0) అయి తీవ్ర విమర్శలు ఎదుర్కొన్న అభిషేక్, సరైన సమయంలో ఫామ్‌లోకి వచ్చి అందరి నోళ్లు మూయించాడు. చెన్నైలోని చెపాక్ స్టేడియంలో జరిగిన ఈ పోరులో కేవలం 30 బంతుల్లోనే 55 పరుగులు బాదాడు. ఇందులో 4 ఫోర్లు, 4 కళ్లు చెదిరే సిక్సర్లు ఉన్నాయి. టీ20 వరల్డ్ కప్‌లో అతనికి ఇది మొదటి హాఫ్ సెంచరీ కావడం విశేషం. అభిషేక్ శర్మ ఇలా ఒక్కసారిగా గాడిలో పడటం వెనుక టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ వేసిన ఒక తెలివైన మాస్టర్ ప్లాన్ ఉంది. ఈ మ్యాచ్‌కు ముందు వరకు అభిషేక్ ఫామ్ చాలా దారుణంగా ఉండేది. లెఫ్ట్ హ్యాండర్ కావడంతో ప్రత్యర్థి జట్లు ఆఫ్ స్పిన్నర్లను రంగంలోకి దింపి అతడిని కట్టడి చేసేవి. అయితే ఈసారి గంభీర్-సూర్య ద్వయం ఒక వ్యూహాన్ని మార్చారు. ఇషాన్ కిషన్‌ను పక్కన పెట్టి, సంజూ శామ్సన్‌ను జట్టులోకి తీసుకోవడమే కాకుండా నేరుగా ఓపెనింగ్‌కు పంపారు. దీనివల్ల లెఫ్ట్-రైట్ కాంబినేషన్ కుదిరి జింబాబ్వే కెప్టెన్ లెక్కలు తలకిందులయ్యాయి. సాధారణంగా ఇద్దరు లెఫ్ట్ హ్యాండర్లు ఓపెనింగ్ చేస్తే ప్రత్యర్థులు ఆఫ్ స్పిన్నర్లతో బౌలింగ్ మొదలుపెడతారు. కానీ ఈసారి రైట్ హ్యాండర్ అయిన సంజూ శామ్సన్ క్రీజులోకి రావడంతో జింబాబ్వే ఆ సాహసం చేయలేకపోయింది. సంజూ స్పిన్‌ను అద్భుతంగా ఆడతాడు కాబట్టి, వారు పేసర్లను దించక తప్పలేదు. పేస్ బౌలింగ్‌ను చీల్చి చెండాడటంలో అభిషేక్ సిద్ధహస్తుడు. సరిగ్గా ఇదే జరిగింది. సంజూ శామ్సన్ 15 బంతుల్లోనే 24 పరుగులు చేసి మంచి పునాది వేయగా, అభిషేక్ తన దూకుడుతో స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. వీరిద్దరి మధ్య కుదిరిన 48 పరుగుల భాగస్వామ్యం ఈ టోర్నీలో భారత్‌కు అత్యుత్తమ ఓపెనింగ్ పార్ట్‌నర్‌షిప్. పవర్ ప్లే ముగిసేసరికి భారత్ ఏకంగా 80 పరుగులు చేసింది. ఈ అదిరిపోయే ఆరంభం వల్లే టీమిండియా 256 పరుగుల భారీ స్కోరును సాధించగలిగింది. అభిషేక్ శర్మ తిరిగి ఫామ్‌లోకి రావడం, సంజూ శామ్సన్ మెరుపులు మెరిపించడం చూస్తుంటే గంభీర్ వ్యూహం నూటికి నూరు శాతం ఫలించిందని అర్థమవుతోంది. ఈ గెలుపుతో భారత్ సెమీఫైనల్ దిశగా మరో అడుగు వేసింది. సెమీస్ లాంటి కీలక మ్యాచ్‌ల ముందు అభిషేక్ బ్యాట్ ఝుళిపించడం భారత అభిమానులకు పెద్ద ఊరటనిస్తోంది.

## మ్యాచ్‌లో మెరిసిన మిస్టరీ గర్ల్..

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో భాగంగా భారత్, జింబాబ్వే మధ్య మ్యాచ్ జరుగుతుండగా.. ఓ అమ్మాయి టీవీ కెమెరాల్లో కనిపించింది. బాలీవుడ్ హీరోయిన్‌ను తలపించేలా ఆ అమ్మాయి ఉండటంతో కెమెరామెన్ పదే పదే ఆ యువతిని చూపించాడు. ఇంకేముందు క్షణాల్లో ఆ ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. మ్యాచ్ పూర్తి కాక ముందే ఆ అమ్మాయి నెటిజన్ల క్రష్‌గా మారిపోయింది.ఆమె అందానికి ఫిదా అయిన నెటిజన్లు.. ఆ ఫొటోలను నెట్టింట తెగ షేర్ చేస్తున్నారు. పిచ్చెక్కిచ్చే అందమని, ఆమె ముందు బాలీవుడ్ హీరోయిన్ కూడా పనికిరాదని, అందమే అసూయపడేలా ఉందని కవిత్వం చెబుతున్నారు. ఆమె ఎవరో తెలియజేయాలని, ఇన్‌స్టా ఐడీ ఉంటే చెప్పండని ఎక్స్ చాట్‌బాట్ గ్రోక్‌ను గోకుతున్నారు. మరికొందరు మాత్రం కెమెరామెన్‌ను ప్రశంసిస్తున్నారు. ప్రేక్షకులను ఏ మాత్రం నిరుత్సాహపరచరని, ప్రతీ మ్యాచ్‌లో అందాలను చూపిస్తారని కామెంట్ చేస్తున్నారు. నవ్వుతూ ఉన్న ఆమె ఎక్స్‌ప్రెషన్స్ నెటిజన్ల మనసులను దోచేస్తోంది. ఎట్టకేలకు నెటిజన్లు ఈ మిస్టరీ వివరాలను రాబట్టారు.ఆమె పేరు నైనా భాన్. ఆమె క్రికెట్ అభిమాని మాత్రమే కాదు. నటి, ఫిల్మ్ మేకర్, పాడ్‌కాస్టర్. అమెజాన్ ప్రైమ్ వీడియో సిరీస్ 'మేడ్ ఇన్ హెవెన్' లో 'దిల్‌షాద్' పాత్రతో నైనా గుర్తింపు పొందింది. అయితే, నెట్‌ఫ్లిక్స్ సిరీస్ 'క్లాస్' (స్పానిష్ సిరీస్ 'ఎలైట్' భారతీయ అనుకరణ) లో ఆమె పోషించిన 'కోయల్ కల్రా' పాత్ర ఆమె కెరీర్‌లోనే ఒక మైలురాయిగా నిలిచింది. ఈ నటనకు ఆమె విమర్శకుల ప్రశంసలతో పాటు అవార్డులను కూడా అందుకుంది.నటనతో పాటు పాడ్‌కాస్టర్‌గా.. లైఫ్ స్టైల్ కంటెంట్ క్రియేటర్‌గా, సింగర్‌గా కూడా రాణిస్తోంది. ఇ ఈ మ్యాచ్‌లో భారత్ 72 పరుగుల భారీ తేడాతో విజయం సాధించిన సంగతి తెలిసిందే. ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 256 పరుగుల భారీ స్కోర్ చేసింది. జింబాబ్వే బౌలర్లలో రిచర్డ్ నగర్వా, బ్రెస్సింగ్ ముజుర్బాని, మపోసా, సికందర్ రజా తలో వికెట్ తీసారు. అనంతరం జింబాబ్వే 20 ఓవర్లలో 6 వికెట్లకు 184 పరుగులు చేసి ఓటమిపాలైంది. బ్రియాన్ బెన్నెట్(59 బంతుల్లో 8 ఫోర్లు, 6 సిక్సర్లతో 92 నాటౌట్)తన జోరు కొనసాగించగా.. కెప్టెన్ సికందర్ రజా(21 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 31) దూకుడుగా ఆడాడు. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్(3/22) మూడే వికెట్లు తీయగా.. వరుణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్, శివమ్ దూబే చెరో వికెట్ తీసారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609